





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 27, జూన్, 2025






# కొత్తగడెం కార్పొరేషన్ కే కే గ్రహణం పట్టేనా ..?

- అధికారుల ఉదాసీనతతో చెలరేగిన కేటుగాడు..!?
- అధికారంలో ఎవరున్నా ఆయనకు మొకరిల్లాల్సిందే
- కొత్తగూడెంలో రాజకీయ నాయకులకు ఆయనంటే హడల్


వివరాలు 2లో..

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ రాష్ట్రంలో సిరుల తల్లిగా ఖ్యాతి గాంచిన సింగరేణికి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉందని అంటే కొత్తగూడెం అని టక్కున సమాధానం ఇస్తారు. ఆ ప్రధాన కార్యాలయం చుట్టూ ఉన్న జనవాసాలతో ఏర్పడిందే కొత్తగూడెం పట్టణం. ఐదు దశాబ్దాల క్రితం కొత్తగూడెం పట్టణ పాలన కోసం ప్రభుత్వం నోటిఫైడ్ ఏరియా కమిటీ ని ఏర్పాటు చేసింది. కాలక్రమంలో జనాభా ప్రాతిపదికన రెండు దశాబ్దాల క్రితం కొత్తగూడెం పురపాలక సంఘంగా ఏర్పడింది .పురపాలక సంఘంగా ఏర్పడగానె కన్నేసాడో కేటుగాడు. కేటుగాడు అప్పుడే రాజకీయ అరంగేట్రం చేశాడు.అప్పటి రాష్ట్ర మంత్రి సంబాని చంద్రశేఖర్ శిష్యుడి గా చెప్పుకుని కొత్తగూడెం పురపాలక సంఘం ఎన్నికల సమయంలో అధికార పార్టీ వార్డ్ కౌన్సిలర్ టిక్కెట్ ఆశించి బంగపడ్డాడు.వెంటనే తన రాజకీయ చతురతతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచాడు. తన నివాసం ఉంటున్న ప్రాంతంలో వ్యాపార సంస్థలు ఉండటం వివిధ వర్గాల వారు ముక్యంగా తన సామజిక వర్గం వారు అధికంగా నివాసం ఉండటంతో అప్పటి రిజర్వేషన్ ప్రకారం జనరల్ సీట్ కావడంతో ఆ కేటుగాడీకి కలసి వచ్చింది.







మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో

## ప్రజలు భాగస్వామ్యం కావాలి

### మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రారంభించిన పోలీస్ కమిషనర్






మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీలో మమత మెడికల్ కాలేజ్ , హార్వేస్ట్ కాలేజ్, ఎస్ ఆర్ %డ% జిఐఎన్ ఆర్ ఐ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు. మమత రోడ్డు లో గల టాటా మోటార్ సర్వీస్ సెంటర్ నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు సాగిన ఈ ర్యాలీ ని అడిషనల్ కలెక్టర్ (స్దానిక సంస్థల ) డాక్టర్ పి. శ్రీజ గారితో కలసి పోలీస్ కమిషనర్ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి , యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు.


2లో




## అక్రమ కట్టడానికి నోటీస్ జారీ..

### సూర్య కథనానికి స్పందన




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలం ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరిలో ఓ వెంచర్లో నిర్మాణ చేస్తున్న అక్రమ కట్టడానికి ఏదులపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆల శ్రీనివాసరెడ్డి సూచనలతో బుధవారం నోటీస్ జారీ చేశారు . దీనిపై మంగళవారం సూర్య దినపత్రికలో అక్రమ కట్టడాలకు అధికారులు అండ అనే శీర్షికన కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే.


2లో




## మా కూతురికి న్యాయం చేయండి

### పిల్లలు పుట్టడం లేదని ఎన్ఆర్ఐ అల్లుడు మానసికంగా వేధిస్తున్నాడు

### నాలుగు నెలలు దాటిన అమ్మాయిని తీసుకువెళ్లడం లేదు

### ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- తమ కూతురికి న్యాయం చేయాలని, పిల్లలు పుట్టడం లేదని ఎన్ఆర్ఐ అల్లుడు మానసికంగా వేధిస్తున్నాడని తల్లిదండులు ఆవేదన చెందుతున్న సంఘటన ఇల్లందులో జరిగింది. తల్లిదండ్రుల కథనం ప్రకారం అమెరికాలో ఉద్యోగం, మంచి సాంప్రదాయం గల కుటుంబమని పెద్దమనుషుల మాటలు నమ్మి హైదరాబాద్ బోడుప్పల్ ప్రాంతానికి చెందిన తాము తమ అమ్మాయి శ్రావ్యను ఇల్లందు సమీపంలోని


3లో

# కొత్తగూడెం కార్పొరేషన్ కీ గ్రహణం పట్టేనా ..?

మొదటి పేజీ తరువాయి

అప్పుడు మొదలైంది ఆ కేటుగాడి దండయాత్ర. అది మొదలు కొని తన రాజకీయ చతురతతో పురపాలక శాఖ అడ్మినిస్ట్రేషన్ రూల్స్ జీ ఓలు పురపాలక శాఖలో ఉన్న లొసుగులు అన్నిటి మీద పట్టు సాధించాడు.పురపాలక శాఖ మీద ఉన్న పట్టు ఎటువంటిదంటే పురపాలక శాఖ అధికారులు తమ సందేహాలు నివృత్తికీ ఈ కేటుగాడును సంప్రదిస్తారంటే అతిశయోక్తి కాదు. పురపాలక శాఖలో ఇంటి నెంబర్ మారాలన్న ,మ్యుటేషన్ కావాలన్న,కొత్త నెంబర్ కావాలన్న ఇతగాడ్ని సంప్రదిస్తారట.ఈ కేటుగాడు ఇంట్లో ఒక అనధికార దర్బార్ నడుపుతూ తన ఇష్టారాజ్యంగా అక్రమ సంపాదన మొదలు పెట్టి కోట్లకు పడగలేట్టాడని ఆరోపణలు లేకపోలేదు.వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కొత్తగూడెం పట్టణ పరిసరాల్లో సింగరేణి సంస్థ తన అదినోములోని భూమిని ప్రభుత్వానికి తిరిగీ ఇచ్చేసింది. ఆ భూమి కి ప్రభుత్వం యాజమాన్య హక్కులు కల్పించేందుకు దానిని జి ఓ నెం 76 తీసుకొచ్చింది. ఇది ఈ పాపాల బైరవుడి పంట పండించిందంటే నమ్మశక్యం కాదు .వివాద భూములు కోర్టులో ఉన్న భూములు ఏదయినా సరే ఇతగాడ్ని కలిస్తే ఇట్టే పరిష్కరించబడతాయి. ఈ చాణుక్యుడి వార్డు లో ఉన్న ఇంటి యజమానులు జి ఓ నెం 76 పట్టాలు పొందేందుకు ఒక్కకరు రెండు నుండి మూడు లక్షల రూపాయలు ముడుపులు చెలించారని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ నేపద్యంలో కేటుగాడు ఎప్పటికి పురపాలక శాఖ లో చక్రం తిప్పాలని నిరంతరం కృషి చేస్తూ ఉంటాడు.గత రెండు దశాబ్దాలుగా తన వార్డు జనరల్ కేటగిరీ గా ఉండేందుకు వచ్చిన మున్సిపల్ కమిషనర్లను తన చాణిక్యతతో నయనో బయనో బెదిరించి తన చెప్పుచేతలలో ఉంచుకుంటాడట.చివరికి మున్సిపల్ అధికారుల నిర్లిప్తత ప్రజల ఆస్తుల వివరాలను గోప్యంగా ఉంచేందుకు మున్సిపల్ కమిషనర్ కి మాత్రమే వాడే అధికారిక కంప్యూటర్ తాలూకు కీ ఈ కేటుగాడు చెంతకు చేరిందని పట్టణ ప్రజలు మాట్లాడుతున్నట్లు తెలుస్తుంది.రెండు దశాబ్దాలుగా ఎంత మంది మున్సిపల్ కమిషనర్లు మారినా ఆ కంప్యూటర్ కీ ఇతని వద్దనే ఉందనే విమర్శలు లేకపోలేదు . దానిని మార్చే దుస్సాహసం ఏ మున్సిపల్ కమిషనర్ చేయలేదంటే ఈ షాడో మున్సిపల్ కమిషనర్ అంటే అంత హడల్.పురపాలక శాఖ అంటేనే పుర ప్రజల పనులకు లంచాలు ఇవ్వందే పనులు జరగవు.అందుకే అధికారులందరు ఈ కేటుగాడి తో కుమ్మయ్యారని కొత్తగూడెం ప్రజలు వాపోతున్నారు.కొత్తగూడెం యం. యల్. ఏ కూనంనేని సాంబశివరావు కృషి తో కొత్తగూడెం పట్టణం, పాల్వంచ పట్టణం ,సుజాత నగర్ మండలం లోని ఆరు గ్రామాలను కలుపుకుని కొత్తగూడెం మహానగర పాలక సంస్థగా ఏర్పడింది.గత నెల 15వ తేదీ ప్రభుత్వం తెలంగాణ మున్సిపల్ లా అమండమెంట్ ఆర్డినెన్స్ నెం 17/2025 తీసుకొచ్చింది. నూతనంగా ఏర్పాటు చేసిన నగర పాలక సంస్థ లో జి ఓనెం103 నిగత నెల 28 తేదీన 60 వార్డులు(డివిజన్)గా ప్రకటన వెలువడింది.అసలు విషయం ఇక్కడే ఉత్పన్నం అయ్యింది.నూతనంగా ఏర్పాటు చేసిన నగర పాలక సంస్థ లో వార్డుల విభజన భద్రాద్రి జిల్లా కలెక్టర్, కొత్తగూడెం,పాల్వంచ, మున్సిపల్ కమిషనర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత మండలంలోని తహశీల్దార్ లు స్థానిక యం. యల్. ఏ ని కలిపి ఒక హైలెవెల్ కమీటీ ని ఏర్పాటు చేయాలి కానీ విస్తుపోయే విషయం ఏమిటంటే స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కేటుగాడి మాయలో పడి తమ పార్టీ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సహాయ సహకారాలు తీసుకోవాలని ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుసుతుంది. ఇదే అదనుగా భావించి ఈ కేటుగాడు తమ రాజకీయ ప్రత్యర్థులకు అసలు పోటీ చేయడానికి వీలు లేకుండా అడ్డగోలుగా వార్డుల విభజన చేశారని ఒక మాజీ కౌన్సిలర్ గగ్గోలు పెడుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు . ముక్యంగా అధికార కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచేందుకు కుట్ర చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.వార్డుల విభజన సాధారణంగా భౌగోళికంగా సరిహద్దులు కలుపుకొని పరిపాలనా సౌలభ్యం కొరకు జనాభా ప్రాతిపదికన చేయాల్సి ఉంటుది. కానీ ఈ కేటుగాడు తన వార్డు ని జనరల్ గా మార్చేందుకు ఓసి,లు తన సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్న ఏరియా ఇండ్లని కలుపుకొని భౌగోళికంగా తన నివాసం(వార్డు) పరిధిలో లేకపోయినా ప్రక్క వార్డులో నుండి కలుపుకొని ఒక వార్డు గా ఏర్పాటు చేశారని ఆరోపిస్తున్నారు .ఇంకొక చోట జాతీయ రహదారికి ఇరువైపులా ఇండ్లను కలుపూతు వార్డు ఏర్పాటు చేశారు.ఇంకొక చోట ఒక వార్డు పొడవు మూడు కిలోమీటర్ల దాటి భౌగోళిక సరిహద్దుల సంబంధం లేకుండా ఏర్పాటు చేశారు. ఈ వార్డుల విభజన సహేతుకంగా భౌగోళిక సరిహద్దుల ప్రకారం జరగలేదని పెద్ద ఎత్తున ప్రజలు రాజకీయ నాయకులు మాజీ కౌన్సిలర్ లు లిఖితపూర్వకంగా అభ్యంతరం తెలిపినట్లు సమాచారం..ఇప్పటికయినా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని వార్డుల విభజన పై విచారణ జరిపించాలని, కొత్తగూడెం మునిసిపల్ కంప్యూటర్ కీ ని పదిలం చేసి దగా కోరు కేటుగాడి నుండి ఇప్పుడే పురుడు పోసుకున్న కొత్తగూడెం మహానగర పాలక సంస్థ ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి









మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తూన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. జిలాల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు, యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి రాంగోపాల్ రెడ్డి , డాక్టర్ నీతీశ్, ఇన్స్పెక్టర్లు భానుప్రకాశ్, కరుణకర్, స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అక్రమ కట్టడానికి నోటీస్ జారీ..

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో నోటీసులు జారీ అయినప్పటికీ నిర్వాహకులు నిర్మాణ పనులు యదేచ్ఛగా కొనసాగిస్తూనే ఉన్నారు. కాగా గురువారం సైతం పనులు నిర్వహిస్తుం డడంతో అధికారులు ఎట్టకేలకు అక్కడికి వెళ్లి పనులు నిలుపుదల చేపించారు. అయినప్పటికీ నిర్వాహకులు ఓ కాంగ్రెస్ అధికారి నేత ప్రోత్బలంతో నోటీసు జారి అయినప్పటికీ పనులు చేపట్టినట్లు సమాచారం. అసలు జీవో నెంబర్ 168 ద్వారా ఏదులాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏడు రోజుల్లో చేపట్టిన నిర్మాణానికి నిలిపి వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ బరితెగింపుటకు పాల్పడిన తిరువిస్తూ కొలుపుతుంది. ఏదేమైనాప్పటికీ అధికారులు అక్రమ నిర్మాణం అని తేల్చిన అడ్డగోలు వ్యవహరిస్తుండటంపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారి పార్టీ నేత అండతో జరుగుతున్న పరిణామంపై ప్రతి పక్ష పార్టీల సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా నిర్మాణాన్ని నిలుపుదల చేయకపోతే పెద్ద ఎత్తున ప్రతిపక్షాలు ఆందోళనకు సిద్ధం అయినట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తే తప్ప అక్రమ నిర్మాణం వ్యవహారం ఆగేలా కనిపించడం లేదు. ఓ అధికారిక కాంగ్రెస్ నేత అధికార బలంతోనే నేర్పుతుండడం గమనర్హం . ఈ పోకడాలపై సూర్య దినపత్రిక అక్షరమే ఆయుధంగా వెలుగులోకి తీసుకురావడంపై పలువురు అభినందనలు తెలిపారు.

# పంచాయతీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన డీపీఓ చంద్రమౌళి

### నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులకు ఆదేశం

### పాఠశాలలో ఇంకుడు గుంటలు పరిశీలన





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పర్యటించారు. పర్యటనలొ భాగంగా డీపీఓ 264/ఆ సర్వే నెంబర్లొని రెండు కుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో పంచాయితీ కార్యాలయ నూతన భవనం, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, వాటికీ సంభందించిన నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలొ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి గత మే 6వ తేదీన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ భూమి పూజ చేసిన విషయం మండల ప్రజలకు తెలిసిందే.అనంతరం డీపీఓ జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలొ నిర్మాణంలొ ఉన్న ఇంకుడు గుంటను పరిశీలించారు. ఇంకుడు గుంటల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్, ఏపిఓ రవికుమార్ పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అధికారులు..





**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్) –** మణుగూరు క్రాస్ రోడ్ రథం గుట్ట , అర్బన్ పార్క్ వద్ద కారులో అక్రమంగా తరలిస్తున్న 21.5 కేజీల గంజాయిని ఖమ్మం ఎన్ఫోర్సుమెంట్ సి.ఐ రమేష్ పట్టుకున్నారు. దాని విలువ సుమారు రూ 13 లక్షలు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఫోర్సుమెంట్ సి.ఐ రమేష్ మాట్లాడుతూ ఒరిస్సా రాష్టం నుండి మణుగూరు మీదుగా హైదరాబాద్ తరలిస్తున్నట్లు తమకు ఉన్న సమాచారం తో మణుగూరు పార్క్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఫార్చూనర్ కార్ లో 6 యువకులు ప్రయానిస్తుండగా ఒకరు పారి పోగా 5 గురు యువకులను విచారించగా వారి వద్ద 21.5 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుకున్న గంజాయి, 5 గురు యువకులను స్థానిక ఆబ్కారీ సి.ఐ కి అప్పగించామని తెలిపారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న మోడీ పరిపాలన..

### నాడు, నేడు పాలకులకు కమ్యూనిస్టులే లక్ష్యం..

### మతతత్వ నయా ఫ్యాసిస్ట్ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి : సిపిఎం



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)-** 1975 సంవత్సరంలో దేశాన్ని పరిపాలించిన ఇందిరా గాంధీ నిరంకుషత్వంగా ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించి 50 ఏళ్లు అవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రసంగించారు. నాడు నిర్బంధాలతో, నిరంకుశత్వంతో అధికారాన్ని కాపాడుకోగలమని ఇందిరా గాంధీ భావించిందని, కమ్యూనిస్టు నాయకులను ప్రధానంగా సిపిఎం నేతలపై నిర్బంధాన్ని ప్రయోగించి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేసిందన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమించిన ఫలితంగా 77 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఘోరమైన ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆనాడు ఎమర్జెన్సీకి మద్దతు పలికిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు నేడు సంవిధాన్ హత్య దివస్ (రాజ్యాంగ హత్యా దినం) గా జూన్ 25న కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వాస్తవానికి మోడీ పాలనలో నేడు మనం చూస్తున్నది ఎమర్జెన్సీ నాటి నిరంకుశత్వపు పోకడలే అని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రచయితలు, జర్నలిస్టులు,విద్యార్థులు, రాజకీయ ప్రత్యర్థులపై 'ఉపా చట్టం పేరుతో గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి,ఒత్తిడికి గురి చేయడానికి రాజ్యం చేతిలో ఉన్న సిబిఐ,ఈడి తదితర ప్రభుత్వ సంస్థలను ఉపయోగిస్తుందన్నారు. ఫెడరలిజాన్ని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, దేశంలో మత ఘర్షణలు సృష్టించి లౌకిక విలువలను దెబ్బతీస్తోందన్నారు. నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి నిరంకుశంగా పాలిస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపించేలా రాజ్యాంగాన్ని దెబ్బతీస్తూ నిరంకుశంగా పరిపాలన చేస్తుందని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మతతత్వ నయా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తోందన్నారు. బిజెపి అమలు చేస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి డి రామకృష్ణ సభ్య రాంబాబు, లక్ష్మీకాంత, రాధా చిట్టెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిషేధించాలి – సిఐ అశోక్

### విద్యార్థులతో భారీ ర్యాలీ




**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా అశ్వాపురం పోలీస్ స్టేషన్ నుంచి జగదాంబ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకూ పోలీసులు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ అశోక్ బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు యువత కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు సేవించి మానసికంగా, శారీకంగా జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించినా, రవాణా సాగించినా చట్టరీత్యా నేరమన్నారు. యువత భవిష్యత్ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని సాధించే వరకు శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, కోలా శశికాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్దీపకం వర్క్ బుక్ ప్రింటింగ్ సరఫరా కొరకు టెండర్ల ఆహ్వానం

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )-** గిరిజన బాల,బాలికలకు విద్యతోపాటు వారిలో ఉన్న నైపుణ్యాలు, ప్రతిభను బయటకు తీయడానికి ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు (ఉద్దీపకం వర్క్ బుక్-2) ముద్రించి సరఫరా చేయుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రింటింగ్ ప్రెస్ దారుల నుండి టెండర్లు ఆహ్వానం కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో సుమారుగా 13,206 మంది విద్యార్థులకు 30,89,784 పేజీలను ముద్రించి సరఫరా చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల ప్రింటింగ్ దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ, భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొందవలసిందిగా ఆయన కోరారు. టెండర్ ఫారంలను ఈనెల 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు సమర్పించాలని, సాయంత్రం ఐదు గంటలకు ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పూర్తి వివరములకు ఉపసంచాలకులు (గి,సం, శాఖ) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 970 1315526 మరియు 9182861609 ద్వారా తెలుసుకోవాలని ఆయన వెల్లడించారు.

# మా కూతురికి న్యాయం చేయండి

మొదటి పేజీ తరువాయి

లలితాపురం వాస్తవ్యులైన పెండ్లి ఉపేందర్ రెడ్డి, పద్మజల కుమారుడైన ఎన్నారై నవీన్ రెడ్డికి ఇచ్చి 2023లోపెళ్లి చేశామని తెలిపారు. వివాహ అనంతరం అమ్మాయిని అమెరికాకు తీసుకెళ్లి కొన్ని నెలల తర్వాత ఏవో సాకులు చెబుతూ హైదరాబాద్ కు పంపించారని, నాలుగు నెలలు దాటుతున్నప్పటికీ తీసుకు వెళ్లకుండా తాను అమెరికాలో ఉంటూ తమ కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నారని శ్రావ్య తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివాహానంతరం తొలిసారి అమ్మాయిని అమెరికా తీసుకువెళ్లాడని, కొన్ని నెలల తర్వాత ఇద్దరం కలిసి హైదరాబాద్ వెళ్దామని చెప్పి ఫిబ్రవరి నెలలో అమ్మాయి ఒక్కదాన్నే హైదరాబాద్ పంపించాడని, అయితే ఇద్దరం కలిసి వెళ్ళవచ్చు కానీ ప్రస్తుతం ఫ్లైట్ టికెట్ రూ 50 వేలు తక్కువగా ఉన్నదని ముందు నువ్వు వెళ్లిన తర్వాత నేను కూడా వస్తానని అబద్ధం చెప్పి శ్రావణి పంపించాడని అన్నారు. హైదరాబాద్ వచ్చిన తర్వాత అమ్మాయి తమ ఇంట్లోనే ఉంటుండగా ఒకరోజు నవీన్ రెడ్డి సోదరుడు హరీష్ రెడ్డి, ఆయన భార్య కలిసి బోడుప్పల్ వచ్చారని, శ్రావ్యను కొన్ని రోజులు తీసుకెళ్తామని చెప్పడంతో పంపామని పేర్కొన్నారు. అయితే శ్రావ్య బావ, తోటి కోడలు ఇద్దరు కలిసి ఓ రోజు బయటికి వెళ్దాం అని ఆసుపత్రికి తీసుకెళ్లారని, శ్రావ్యకు తెలవకుండానే కొన్ని టెస్టులు చేయించారని, అనుమానం వచ్చిన శ్రావ్య డాక్టర్ ను సంప్రదించడంతో అన్ని బాగానే ఉన్నాయి లోపం ఏమీ లేదని చెప్పినట్లు వారు పేర్కొన్నారు. శ్రావ్యకు వివాహమై రెండు సంవత్సరాలు కావస్తున్న పిల్లలు పుట్టడం లేదన్న అనుమానం వాళ్లలో ఉందని, అలాంటప్పుడు భార్యాభర్తలు ఇద్దరు కలిసి డాక్టర్‌ను సంప్రదించి ఉంటే బాగుండేదని, కానీ లేనిపోని అనుమానాలతో వారు అమ్మాయిని మానసికంగా హింసించడం తగదని వారన్నారు. శ్రావ్య హైదరాబాద్ వచ్చి నెలలు దాడుతున్నప్పటికీ నవీన్ రెడ్డి రాకపోవడంతో అనుమానం వచ్చిందని, తాము ఫోన్ చేసినప్పటికీ సరైన సమాధానం రాలేదని వారన్నారు. ఈ విషయమై కొద్దిరోజుల క్రితం ఇల్లందులోని అల్లుడి తల్లిదండ్రుల వద్దకు వెళ్లామని, నవీన్ రెడ్డిని పిలిపించాలని కోరగా వారు దురుసుగా ప్రవర్తించి నవీన్ రెడ్డి అమెరికా నుండి రాడని, బూతులు తిట్టినట్లు వారు పేర్కొన్నారు. ఇక చేసేది లేక ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, స్టేషన్ సీఐ నవీన్ రెడ్డి తల్లిదండ్రులను పిలిచి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుని భార్యాభర్తలు కలిసి జీవించే విధంగా మాట్లాడుకోవాల్సిందిగా ఉపేందర్ రెడ్డి పద్మజలకు సూచించారన్నారు. అయితే ఈ విషయాన్ని అమెరికాలోని తమ కుమారునికి ఉపేందర్ రెడ్డి పద్మజలు ఏ విధంగా చెప్పారు కానీ రెచ్చిపోయిన ఆయన సిఐను టార్గెట్ చేసినట్లు వారి పేర్కొన్నారు.

### ఆడబిడ్డకు న్యాయం చేయాలనే సీఐ నవీన్ రెడ్డి తల్లిదండ్రులను స్టేషన్ కు పిలిపించారు

తమ అమ్మాయిని అల్లుడు తీసుకువెళ్లడం లేదని తాము ఇల్లందు పోలీస్ స్టేషన్లో సిఐకి కంప్లైంట్ చేయగా మానవతా దృక్పథంతో, ఆడబిడ్డకు న్యాయం చేయాలన్న మంచి మనసుతో తమ అల్లుని తల్లిదండ్రులైన ఉపేందర్ రెడ్డి, పద్మజలను స్టేషన్ కు పిలిపించి మాట్లాడారని, అక్కడే ఉన్న తాము కూడా అల్లుడిని పిలిపించి మా అమ్మాయి కాపురాన్ని నిలబెట్టాలని ప్రాధేపడినప్పటికీ వారు నవీన్ రెడ్డి హైదరాబాద్ రారని ఏమి చేసుకుంటారో చేసుకోండి అని తెగేసి చెప్పారని వారు పేర్కొన్నారు. అటు తర్వాత సిఐ నవీన్ రెడ్డి ని పిలిపించాలని కోరినప్పటికీ వారు పెడచెవిన పెట్టి వెళ్లిపోయారని వారన్నారు.

### ఇద్దరి మధ్య సస్పెన్షన్ కు గురి అయిన సిఐ

భార్యాభర్తలను కలపాలని పోలీస్ స్టేషన్ కు పిలిపించిన నేరానికి సీఐ బత్తుల సత్యనారాయణ పై సస్పెన్షన్ వేటు పడిందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. శ్రావణి కంప్లైంట్ మేరకు తన తల్లిదండ్రులను సిఐ స్టేషన్ కి పిలిపించడాన్ని అవమానంగా భావించిన ఎన్నారై నవీన్ రెడ్డి తన పలుకుబడి మేరకు సామాజిక వర్గానికి చెందిన ఒక ఉన్నతాధికారి ని సంప్రదించి సీఐపై సస్పెన్షన్ వేటు వేయించాడని ప్రజలనుకుంటున్నారు. సిఐ సస్పెన్షన్ జిల్లాలో హాట్ టాపిక్ గా మారడంతో సస్పెన్షన్ను ఎత్తివేయడానికి సిఐ తరఫున ఎమ్మెల్యే కోరం కనకయ్య కూడా హైదరాబాద్ వెళ్ళినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీసబ్ సోదాలు

### రికార్డులు పరిశీలించిన ఏసీబీ అధికారులు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన బూర్గంపాడులోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు అకస్మిక సోదాలు నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ఏసీబీ డీ ఎస్సీ వై.రమేష్ వివరాలు వెల్లడించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం పై పిర్యాదులు రావడంతో ఏసీబీ సిబ్బంది తో కలిసి తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యాలయానికి చేరుకునే సమయానికి కార్యాలయంలో బయట వ్యక్తులు ఉండటం, అలాగే ఆన్లైన్ ద్వారా నగదు లావా దేవీలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. వాటి పై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారు లు చట్ట బద్ధంగా చేయాల్సిన పనికి ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ ట్రోల్ నంబర్ 1064, అధికారిక నంబ ర్ 915438 8981కు పిర్యాదు చేయాలని ఆయన అన్నారు.

# ధారావత్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన చెందిన ధారావతు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మంత్రి తుమ్మల తో పాటు మాజీ జెడ్పిటిసి, మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడు పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాసాని నాగప్రసాద్,కృష్ణారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఐపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### సేవాలాల్ సేన ఇల్లందు అధ్యక్షులు రమేష్ పవర్ నాయక్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** భర్త అనుమానాలను ప్రతిఘటించిన ఓ ఆడబిడ్డ న్యాయం కోసం ఇల్లందు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా సిఐ వారి బంధువులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినందుకు ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేయడం దారుణమని సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు రమేష్ పవర్ నాయక్ అన్నారు.నీతి, నిజాయితీ గల సిఐపై ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు లేవని, ఆడబిడ్డకు న్యాయం చేయాలన్న తపనతోనే ఆయన ఉన్నాడని అన్నారు. ఎన్ఆర్ఐ భర్త మాటలు నమ్మి పోలీసు ఉన్నతాధికారులు సీఐని సస్పెండ్ చేయడం తగదని ఆయన అన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 27, జూన్, 2025

## మాదకద్రవ్యాల వాడకం యువకుల జీవితాలకు శాపంగా మారాయి..

**హెచ్ఎం సిహెచ్ చంద్రకళ..**



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** మాదకద్రవ్యాలకు యువతి, యువకులు బానిసలై జీవితాలను శాపంగా మార్చుకుంటున్నారని బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ అన్నారు. మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక దవ్యాల వాడకం పట్ల కలిగే హానికర పరిణామాలు పై విద్యార్థినిలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడటం పట్ల అమాయకుల జీవితాలు, ఆదిలోనే అంతమవుతున్నాయని ఈ క్రమంలోనే డ్రగ్స్ కు దూరంగా ఉండి శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆశీల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**ఈ ఓ శ్రీనివాస్ మెమోరాండం అందజేసిన కాంగ్రెస్ యూత్ నాయకులు**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఆశీ ల్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతి రాల సుధీర్, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు ఎదారి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. దూరప్రాంతాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలపై అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఆశీల్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలను కాపాడాలని, భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ కు మెమోరాండం అందజేశారు.అనంతరం వారు మాట్లాడారు.భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు చిన్న చిన్న కార్లు, ఆటోల ద్వారా ఆలయానికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీ ఆశీలు పాట ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర రూ 50 వసూలు చేయవలసి ఉండగా, రూ 100లు వసూలు ఎందుకు చేస్తున్నారని, గ్రామ పంచాయతీ ఆశీల్ పాట కాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిక రేట్లు వసూళ్లు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక రేట్లు వసూలు చేస్తున్న ఆ కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## నేటి నుండి హెడ్ పోస్టాఫీస్‌లో ఆధార్ సేవ కేంద్రం ప్రారంభం..

**హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ ఎన్ వి.ఎల్. ప్రసన్న**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవా కేంద్రంను నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు కొత్తగూడెం పోస్ట్ మాస్టర్ ఎన్వీఎల్ ప్రసన్న తెలియజేశారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆధార్ కార్డు లలో తప్పుల సవరణలు, కొత్త ఆధార్ కార్డులను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి సవరణకు రుసుము రూ.50/దినుండి 100/దివరకు చెల్లించాలని తెలియజేశారు. పోస్ట్ ఆఫీస్ పని చేయు సమయములలో మాత్రమే పని చేస్తుందని తెలియజేశారు.

## దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు 2 సంవత్సరాలు జైలు శిక్ష

**రూ.2 వేలు జరిమానా విధించిన జ్యుడీషియల్ కోర్టు...**




**ముద్ర సేలం సూర్యా (మేజర్ న్యూస్) –** దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు 2 సంవత్సరాలు జైలు శిక్ష , రూ,2 వేలు జరిమానాను విధించింది జ్యుడీషియల్ కోర్టు.వివరాల్లు కు వెళ్తే ... వంగపూడి నాగమణి వైఫ్ ఆఫ్ లక్ష్మీనారాయణ బోర్గంపాడు మండలం, దుద్దుకూరు వారి స్ట్రీట్ 12 ఏప్రిల్ 2021 తన ఇంట్లో దొంగతనం జరిగిందని బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు కేసు పెట్టినది, తదుపరి బూర్గంపాడు పోలీస్ వారు ఇద్దరు వ్యక్తులపై కేసు పెట్టినారు. కనుమల్ల సందీప్ అలియాస్ సమ్మయ్య సారపాక పుట్టి నవీన్ కుమార్,( అలియాస్ నవీన్) ఎస్సీ కాలనీ పండగల బస్తి బూర్గంపాడు, అను ఇద్దరిపై ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేసి కోర్టు లో చార్జి సీటు దాఖలు చేశారు. అది సీసీ నెంబర్ 823/2021 గా కేసు నడుస్తూ వస్తుంది . ఈ కేసులో గురువారం తుది తీర్పును జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వి, శివ నాయక్ వెల్లడించారు.ఈ తీర్పులో ముద్దాయిలిద్దరికీ రెండు సంవత్సరాలు జైలు శిక్ష. రూ 2 వేలు జరిమానా విధించారు.

## మంత్రులను కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు





**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)–** టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా గాంధీభవన్ లో నియామకపత్రం అందుకున్న అనంతరం నాగా సీతారాములు రోడ్లు,భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య సంపద, క్రీడలు యువజన సేవల మంత్రి వాకాటి శ్రీహరి లను గురువారం వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నాగా సీతారాములుకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యకర్తల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని, పార్టీ కోసం కష్టపడ్డ వారిని అధిష్టానం గుర్తించి మంచి హోదా కల్పిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు.

## పిల్లలకు మాదకద్రవ్యాల గురించి అవగాహన కల్పించాలి

**సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి**




**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** పాఠశాల్లో పిల్లలకు మాదకద్రవ్యాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రమాదేవి పేర్కొన్నారు. మండలం లోని శ్రీ రామ చంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మాదకద్రవ్యాల బాధితులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా మైనర్ పిల్లలే ఉంటున్నారని, అభం శుభం తెలియని పసి పిల్లలకు చాక్లెట్ల రూపంలో ఈ డ్రగ్స్‌కు అలవాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు బాధ్యతగా ప్రతి బిడ్డ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా పిల్లలను ఈ మదకద్రవ్యల బారీ నుండి కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో లో ఈ మదకద్రవ్యల బాధితులను గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల బాధితులకు రిహబిలేషన్ సెంటర్లో పూర్తి స్థాయిలో చికిత్సలు అందించి వారిని తిరిగి సామాన్య స్థితిలో తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సదుపాయాలు కల్పించాయని తెలియ చేశారు.మాదకద్రవ్యాల భాదిత కుటుంబ సభ్యులు భాదితులకు మనోధైర్యం ఇచ్చి రిహబిలేషన్ సెంటర్ లో చేర్పాలని, డ్రగ్స్ రహిత భారత దేశాన్ని నిర్మించేందుకు ప్రతి పౌరుడు భాధ్యత గా పని చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్ తులసి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దమ్మపేట పోలీస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ..**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దమ్మపేట పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల తో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి మాదకద్రవ్యాల నిషేధంపై గ్రామస్తులకు విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి అవగాహన కలిగించారు. ఈ క్రమంలోనే మాదకద్రవ్యాలను వాడుతూ అతి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదాలకు గురై యువకులు మృత్యువాత పడుతున్నారని కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పెంచి పోషించాల్సిన యువకులు కుటుంబ సభ్యుల ఆశలను నట్టేట ముంచి మాదకద్రవ్యాలు వాడుతూ మొగ్గలోనే రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దిశలోనే చిన్న వయసు నుండే మాదకద్రవ్యాల పై అవగాహన కలిగి వాటి దరిదాపులకు వెళ్లకుండా యువకులు జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## మునగ సాగుకు రైతులు చొరవ చూపాలి

**తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి**

**ఉపాధి హామీ పథకం రైతులకు వరం**

**ఏపీవో రామచంద్రరావు.**



**అశ్వారావుపేట రూరల్, సూర్య( మేజర్ న్యూస్) –** ఉపాధి హామీ పథకం ద్వారా మునగ మొక్కలు నాటడం, వాటి పెంపకానికి ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని ఈ పథకం ద్వారా రైతులు, కూలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇది ఒక మంచి మార్గమని అశ్వారావుపేట ఉపాధిహామీ మండల అధికారి రామచంద్రరావు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు పని కల్పించడం, ఆదాయాన్ని పెంచటమే ధ్యేయంగా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఐదు ఎకరాల కంటే తక్కువ భూమి కలిగి ఉండి , ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని, రైతులపై ఆర్థిక భారం పడకుండా మునగ మొక్కలు నాటడం, గుంతలు తవ్వడం, ఇతర సంబంధిత పనులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. రైతులకు అదనపు ఆదాయం పొందాలని ప్రభుత్వం పూర్తిస్థాయిలో సబ్సిడీ కల్పిస్తూ రైతన్నలు ఆర్థిక భారం నుండి బయటపడి ఆర్థికంగా ఎదగాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ఈ పథకం కింద గ్రామ పంచాయతీల అధికారులు, వ్యవసాయ శాఖ , ఇతర సంబంధిత అధికారులు ఈ ప్రక్రియ కొనసాగిస్తారని , పూర్తి సమాచారం గ్రామ పంచాయతీ, వ్యవసాయ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీవో తెలిపారు. ఈ పథకం ద్వారా, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలకు సకరించండి

**- ఖమ్మం లోని బీసీ భవన్ ని ప్రారంభించండి.**
**- మంత్రి తుమ్మల కి వినతి పత్రం అందజేత .**
**- నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు.**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రాజకీయ రిజర్వేషన్ల అమల కు సకరించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్,ఆధ్వర్యంలో రాష్ట్రప్రధాన కార్యదర్శిమోడేపల్లి కృష్ణామాచారి మరియు ఆ సంఘ నాయకులతో కలిసి శ్రీనివాస్ ఖమ్మం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రని అందించారు. అనంతరం శ్రీనివాస్ మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వార మాత్రమే బీసీ లకు నాయ్యం చేసిన వాళ్ళు అవుతారు అన్ని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీ లకు తీవ్ర అన్యాయం చేసింది అని,రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నమ్మి తెలంగాణ బీసీ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి అధికారంలో కి తీసుకువచ్చారు అని అయన గుర్తు చేశారు. ప్రతి మండలాన్ని యూనిట్ గా తీసుకొని 42%రిజర్వేషన్ లను అమలు చేయాలి అని వారు పేర్కొన్నారు. బీసీ రిజర్వేషనలను తేలకుండ నే హారిషరావు,కిషన్ రెడ్డి లు కంగారుపాడుతున్నారని, వాళ్ళు మేక తొల్లు కప్పుకున్న తోడేలు అన్ని ఆయన అన్నారు

ఈ కార్యాకమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి, మండల నాయకులు ఎనుముల రాము యాదవ్, బయ్యారపు నరేంద్ర, లాయర్ చారి పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం.ఈ. బృందం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గురువారం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిర ఆధ్వర్యంలో డి.ఎం.ఈ. బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల లో వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు.గురువారం డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, విభాగ రూం, ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలక్ట్రీసిటీ, శానిటేషన్ విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్, బాధ్యతా యుతమైన ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరిం చారు. మరిన్ని సదుపాయాల కోసం విస్తృతంగా చర్చించారు.రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన వున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్నినిర్మించాలి..ఏసిపి తిరుపతిరెడ్డి

**- యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి,**
**- మత్తుకు బానిసై అందమైన జీవితాలను నాశనం చేసుకోవద్దు, - ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని.. మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు. (సే నో టు డ్రగ్స్) అనే అంశం పై మండల పరిధిలో పిండిప్రోలు గ్రామంలో జాతీయ రహదారిపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీని ఏసిపి తిరుపతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని ఆయన పిలిపునిచ్చారు. మాదకద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు.యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఎంతోమంది జీవితాలు మధ్యంతరంగా ముగిసిపోతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ సమాచారం తెలిస్తే. టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్ గారు తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఎస్సై రామలింగారెడ్డి సిబ్బంది వీరస్వామి వెంకటేష్ రాజు సర్దార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా మత్తు పదార్థాల నివారణ దినోత్సవం

**-ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ మరియు పోలీస్ అధికారులతో అవగాహన ర్యాలీ**




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎక్సైజ్ మరి యు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీలో ముఖ్య అతిథిగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ నాగిరెడ్డి,మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి మధిర టౌన్ సీఐ దోమల రమేష్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులు గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు.మాదక ద్రవ్యాల బారిన పడిన విద్యార్థుల జీవితాలు నరక ప్రాయంగా ఉంటాయని, జీవితంలో సర్వస్వం కోల్పోవలసి వస్తోందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు.మత్తుపదార్థాలు అమ్మే వారి గురించి సమాచారం అందించడం పౌరుల బాధ్యతగా పేర్కొన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువతకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. 17నుంచి 18 ఏళ్లలోపు యువత డ్రగ్స్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఈ దశలో వారికి సరైన మార్గదర్శకం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరము.

**- 15 వ బెటాలియన్ లో....**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
గురువారం నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము బి.గంగారం, నందు మ్యాక్సీ విజన్ ఐ , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం మరియు15వ బెటాలియన్ వారి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండెంట్ ఎన్ పెదబాబు పాల్గొని ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు బెటాలియన్ సిబ్బంది మరియు అదికారులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత కంటి వైద్య శిబిరము లో పాల్గొని వారు కంటి పరీక్షలు చేయించుకోవటం జరిగింది. ఈ సంధర్భంగా కార్యక్రమమును ఉద్దేశించి ముఖ్య అతిధి అయిన కమాండెంట్ ఎన్.పెదబాబు మాట్లాడుతూ మనిషి అవయవలలో అన్నింటికన్న అతి ముఖ్యమైన అవయవం మన కళ్ళు అని అటువంటి కళ్ళు లేకపోతే సృష్టిని చూడలేమని కాబట్టి కంటి సమస్యలు ఉన్నవారందరు తప్పనిసరి పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అదనపు దళాధిపతి ఏ. అంజయ్య , సహాయ దళాధిపతులు ఎస్ డి.రంగారెడ్డి , ఎస్.శ్రీదర్ రాజ, వైద్య నిపుణులు డా.దేవేందర్ , పాషా (టెక్నీషియన్) శ్రీనివాస్ (కౌన్సిలర్) మరియు అర్ ఐ లు, అర్ ఎస్ ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# నేడు జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

## -అపోలో ఫార్మసీ లో 100, భారత్ హ్యుందాయ్‌లో 10 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 27) శుక్రవారం న ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, ఖమ్మంలో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గలవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులకు పదవ తరగతి అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 11 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. భారత్ హ్యుందాయ్ ఖమ్మంలో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ అండ్ ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ అర్హత గల యువతీ, యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం దాదాపు 110 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, 18-35 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిను కలిసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



హైదరాబాదులో గురువారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలుసుకొని వారు నూతన మంత్రి గా ఎన్నికైన సందర్భంగా వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసినరు. అనంతరం రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ తో సత్తుపల్లి నియోజకవర్గంలోని పల అభివృద్ధి మరియు సమస్యలపై వారితో మాట్లాడినారు.

# నాబార్డ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ రుణ అవగాహన సదస్సు

## -సీజీఎం ఉదయ్ భాస్కర్

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

నాబార్డ్ ఆధ్వర్యంలో వ్యవసాయ వ్యవసాయేతర రుణాలపై బ్యాంకులకు అనుబంధ సంస్థలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాబార్డ్ సీజీఎం ఉదయ భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ వ్యవసాయ వ్యవసాయేతర రుణాలు చాలా అందుబాటులో ఉన్నాయని, రైతులకు వీటి మీద అవగాహన కల్పించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు అలాగే సబ్సిడీ స్కీమ్స్ అన్ని రంగాల వారికి అనగా కూరగాయల సాగు,డ్రిప్పులు, డ్రోన్లు,సూక్ష్మ చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు రుణ సదుపాయం ఉందని సబ్సిడీ కూడా అందుబాటులో ఉందని వీటిపై అన్ని బ్యాంకులకు అవగాహన కల్పించారు. అలాగే గవర్నమెంట్ పథకాలైన పిఎం ఈ జి పి, పీఎం కుసుమ, అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, యానిమల్ హస్బండ్రీ, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం, సోలార్ ఫెన్సింగ్ స్కీమ్ ఇతర స్కీములపై వచ్చే సబ్సిడీ గురించి బ్యాంకు రుణాలు గురించి




అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రాజశేఖర్, నల్గొండ డిసిసిబి సీఈఓ శంకర్రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్య రవీంద్రన్ వినయ్ కుమార్ సుజిత్ కుమార్ మేనేజర్ ??రవీందర్ నాయక్ పండురంగా, బ్యాంకు మేనేజర్స్ సంబంధిత అగ్రికల్చర్ హార్టికల్చర్ ఫిషరీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రబోడు పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్ వితరణ...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 26)మండలం ఎర్రబోడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కేవైఏ ఖమ్మం యూత్ అసోసియేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో స్కూల్ కిట్టును వితరణ చేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,వాటర్ బాటిల్,ఇతర సామాగ్రిని అందజేశారు. ఈకార్యక్రమంలో కోమట్లగూడెం హైస్కూల్, ఎర్రబోడు స్కూల్ హెచ్ఎంలు టీ.శారద, పీ.చంద్రశేఖర్, రమేష్, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, జీపీ కార్యదర్శి రాజేశ్వరి, ఆమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ పద్మవీణ, ఉపాధ్యాయులు రమాదేవి, కుర్సం కృష్ణకుమారి, ఉమాదేవి, గ్రామపెద్దలు పండగ కొండయ్య, బొజెడ్ల గోవిందరావు, ముక్కపాటి మోహన్ రావు, రాంబాబు, రామకృష్ణ, నరేందర్,యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రములు వితరణ

## - చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





కన్నం కనకయ్య గారి 27 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు నూతన వస్త్రములు వితరణ చేసే వారితో పాటు సహపంక్తి భోజనం చేశారు. ప్రతి ఏటా విశ్రాంత పశుసంవర్ధక శాఖ ఉద్యోగి అయిన కన్నం కనకయ్య గారి వర్ధంతి రోజున వారిని స్మరిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆనవాయితీగా పారిశుధ్య కార్మికులకు వారి సేవలను గుర్తిస్తూ నూతన వస్త్రములు బహుకరించి వారితో పాటు సహపంక్తి భోజనం చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి ఎంతో నిబద్ధతతో ఎటువంటి పరిస్థితులైన ఎదిరించి వీధులను పరిశుభ్రపరచడమే ధ్యేయంగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనిఅమవని కార్పొరేటర్ కన్నం వైష్ణవి తెలిపారు. ఈ %శ్రీ%కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, నాయకులు బాల్ దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, వేముల విజయ్, సెల్వం జ్ఞానేశ్వర్, గర్మకోటి కిషన్, సుదగాని నరేష్, బచ్చసాయి, కంకల రాజేష్, మోటె జగదీష్, సానిటరీ సూపర్వై %ఖఅ%జర్ సాంబయ్య, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జవాన్ శ్రీనివాస్, లైన్మెన్ శ్రీనివాస్, మల్లేశం, కిరణ్, విజయ్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేకే ఇన్ఫ్రా ప్రోప్రైటర్ ఖలీల్‌కు సతివియోగం

## - నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెంశా సనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన కేకే ఇన్ఫ్రా ప్రోప్రైటర్ నన్నే సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు షేక్ ఖలీల్ కు సతివియోగం జరిగింది. ఆయన భార్య షేక్ సోఫియా (45) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ బుధవారం తుది శ్వాస విడిచింది. గురువారం మరణ వార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శ్రీరామ్నగర్ లోని నివాసం వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అలాగే ఖలీల్ను ఓదార్చి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. మృతురాలికి కుమారుడు ఉన్నాడు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నాయకులు దండి రంగారావు, మాజీ వరంగల్ పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం సురేందర్ రెడ్డి, ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ నివాళులర్పించారు.



# సింగరేణి మండల విద్యాధికారి పోలీస్ సిబ్బంది డ్రగ్స్ మహమ్మారిని అంతం చేసేందుకు విద్యార్థులతో ర్యాలీ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 26)మండల కేంద్రంలోని డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ శాఖ వారు ఎంఈఓ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ మహమ్మారిని అంతం చేసేందుకు స్లొగన్స్ తో కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ కారేపల్లి విద్యార్థులు పోలీస్ స్టేషన్ దగ్గరనుంచి సినిమా హాల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి డ్రగ్స్ నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి కిషోర్ కుమార్ ఎక్స్ఛేంజ్ ఎస్ఐ ఎక్సేంజ్ సిబ్బంది ,కారేపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్యాం ప్రసాద్ పాఠశాల సిబ్బంది,కేజీబీవీ పాఠశాల ఎస్ఓ ఝాన్సీ సౌజన్య, పాఠశాల సిబ్బంది,ఎం ఆర్ సి సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి...

**– వందేళ్ళ చరిత్ర కలిగిన ఒకే ఒక్క పార్టీ సిపిఐ**
**– డిసెంబర్ 26న ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ మహాసభ**
**– మావోయిస్టులు వనం వీడి జనంలోకి రావాలి**
**– ఖమ్మం–కొత్తగూడెం కేంద్రంగా ఇక ప్రజా ఉద్యమాలు**
**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,– అట్టహాసంగా సిపిఐ 14వ మండల మహాసభ**





**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :** దేశంలోని కమ్యూనిస్టు పార్టీలన్నీ ఒకటై ఢిల్లీలో ఎర్రకోటపై ఎర్ర జెండాను ఎగరవేద్దామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద తండాలోని రామ్ లీలా ఫంక్షన్ లోని పొటు ప్రసాద్ ప్రాంగణంలో సిపిఐ 14వ మండల మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేళ్లచెరువు లలిత, మొహమ్మద్ గౌస్ పాషా, లింగా వెంకటనారాయణ, బత్తిని సీతారాములు, జగన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కూనంనేని మాట్లాడారు... ప్రజలు ఇచ్చిన అధికారంతో అమిత్ షా వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మావోయిస్టులు చర్చలకు వస్తామన్నప్పటికీ మారణకాండ చేస్తుండటం సరికాదన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి బిజెపి రైతు వ్యతిరేకిగా పదే పదే వ్యవహరిస్తూనే ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదంతోనే బిజెపి కల్లు లొట్టబోయే గెలిచి మరలా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు. ఆపరేషన్ కగర్కు వ్యతిరేకంగా మావోయిస్టులకు మద్దతుగా నిలిచింది సిపిఐ పార్టీనే అన్నారు. మావోయిస్టులు వనం వీడి జన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని కార్పొరేట్ ప్రభుత్వాలను నమ్ముకుంటే మావోయిస్టులను చంపినట్టే ప్రజలను సైతం చంపుతారన్నారు. రాజకీయ మేధావులు, విశ్లేషకులు, ప్రజలు కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకతను గుర్తుతెరిగారని చెట్టు లాంటి కమ్యూనిస్టును పెంచుకుందామన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని ఖమ్మంలో డిసెంబర్ 26న 5 లక్షల మందితో వేడుకలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలతో తెలంగాణ విధ్వంసానికి గురైందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజల ఆగ్రహానికి గురై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పటికీ సంవత్సరం నర కాలం గడిచిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక తన సమర్ధతను నిలబెట్టుకోవాలన్నారు. ఖమ్మం–భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంగా ఇక ప్రజా ఉద్యమాలు నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజా బలాన్ని కూడగట్టే లా కామ్రేడ్స్ పని చేయాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . అలాగే పలు తీర్మానాలను ప్రవేశపెట్టుకొని ఆమోదింప చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ , ఉన్నం రంగారావు ,ఎడ్లపల్లి శంకరయ్య ,చెరుకుపల్లి భాస్కర్ ,బానోతు రామకోటి, పగిళ్ల వీరభద్రం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, గాదె లక్ష్మీనారాయణ, సీతామాలక్ష్మి, మండల సమితి సభ్యులు పసంగుల చంద్రరావు ,ఏలూరి భాస్కర్ ,మామిడి శంకర్ రెడ్డి , బట్టా బాబు, మేళ్లచెరువు వీరబాబు, వెన్నం భాస్కర్, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఉసికాల రవికుమార్, గణపరపు ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆదర్శ మండలంగా రఘునాథ పాలెం ను తీర్చిదిద్దుతాం....

**–రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**–రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి**
**–విద్య ద్వారానే మన పేదరికం దూరం అవుతుంది**
**–రఘునాథపాలెం మండలం పుటాని తండా, సూర్య తండాలలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు గురువారం నాడు రఘునాథపాలెం మండలం పుటాని తండాలో ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో, సూర్య తండాలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పోల్స్ వేయాలని అన్నారు. జీపీ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, స్టోర్ రూమ్ తొలగించి సమావేశ మందిరం గది విస్తీర్ణం పెంచాలని మంత్రి సూచించారు.జీపీ భవనంలో ఒక రూం ప్రత్యేకంగా రీడింగ్ రూం క్రింద కేటాయించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని, తండాలలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, పొలాలకు వెళ్లేందుకు కనీసం మట్టి రోడ్లు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలని, అంతర్ పంటల క్రింద కూరగాయలను సాగు చేయవచ్చని అన్నారు. రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యా సంస్థ, సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని, అవసరమైతే గిరిజనులకు మరో పాఠశాల తీసుకొని వచ్చి పిల్లలందరు చదువుకునేలా చూస్తామని అన్నారు.మన కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకొని బాగుపడితే మనం పేదరికం నుంచి బయటకు వస్తామని మంత్రి తెలిపారు. పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను స్థానికంగా అందుబాటులో తీసుకుని వస్తున్నామని అన్నారు. మంచుకొండలో రైతు బజార్ ఏర్పాటు చేశామని, కూరగాయలు చెడిపోకుండా ఉండేందుకు అవసరమైతే ఏసి వాహనాలు సబ్సిడీపై అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పెండింగ్ పనులను ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మన గ్రామానికి రూపం గ్రామ పంచాయతీ భవనం అని, దీనిని పూర్తి చేసుకున్న గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఇక్కడ ఒక గదిని గ్రంథాలయం లాగా ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన పుస్తకాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి జరగకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పుటానితండా గ్రామంలో 9 మంది, సూర్య తండా గ్రామంలో 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బి.సి. రిజర్వేషన్తో స్థానిక సంస్థల ఎన్నికలు- ఆర్.జే.సి కృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఈ రోజు జరిగిన బి.సి. ఎక్జిక్యూటివ్ సమావేశంలో ఆర్.జే.సి. కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం 42 శాతం బి.సి. రిజర్వేషన్ తో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చి, హైకోర్టు ఆదేశాల పేరుతో ఎన్నికలు నిర్వహించాలని అనుకోవటం సరియైనది కాదని, సత్వరమే అఖిలపక్ష బేటీ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మరియు బి.జే.పి. పార్టీల పై వత్తిడి తేవాలని అభిప్రాయపడ్డారు. కూరాకుల నాగభుషణం మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలు జరగనట్లయితే కాంగ్రేస్ తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలియజేశారు. బొమ్మా రాజేశ్వరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ పేరుతో గతంలో 23 శాతం ఇవ్వగా ఇప్పుడు అది కూడా నష్టపోయే పరిస్థితి వచ్చిందని, కాబట్టి బి.సి.లు అందరు ఒకే తాటి పైకి వచ్చి 42 శాతం రిజర్వేషన్ పట్టుపట్టి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంఘం నేతలు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల సందర్భంగా బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు...

**–జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్, హెచ్ఎండిఏ గ్రౌండ్ లో బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 25 నుంచి జూన్ 29 వరకు జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఎగ్జిబిషన్ లో కుమ్మరి, మేదరి, నేత/చేనేత, వడ్రంగి, కమ్మరి, పూసల వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తుల వారు స్వయంగా తయారు చేసిన టువంటి వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు ఉంటాయని, ఈ ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులని, అధిక సంఖ్యలో పాల్గొనాలని బీసీ అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజాపాలన కాదు పర్సంటేజీ పాలన...

**-గురుకులాల్లో వసతులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం**
**-రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**
**-మండలంలో విస్తృతంగా పర్యటించిన రాకేష్ రెడ్డి**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రజాపాలన నడుస్తుందని గొప్పలు చెప్పుకోవడం తప్ప రాష్ట్రంలో నడిచేది పర్సంటేజీ పాలన మాత్రమేనని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి మండల కేంద్రంలో పర్యటించారు., తొలుత ఆయన కాకతీయుల కాలం నాటి నిర్మించిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగాల ఉమామహేశ్వర రావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అసలు రైతులు ఎందుకు సంబరాలు చేసుకోవాలి , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సుమారు 511 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా, నాట్లకు నాట్లకు మధ్య వచ్చే రైతుబంధును ఓట్లకు ఓట్లకు మధ్యన తెచ్చే రైతుబంధు కోసమా, ఈ ప్రభుత్వంలో రెండు విడతల రైతుబంధును ఎగవేసినందుకా, ప్రీమియం చెల్లించకుండా రైతు బీమాను అర్ధాంతంగా ఆపినందుకా, పంట బీమా ఎగగొట్టినందుకా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించి బోనస్ ఇస్తానని చెప్పి బోగస్ మాటలు చెప్పినందుకు సంబరాలు చేసుకో వాలని రైతుల తరపున ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానన్నారు. కెసిఆర్ నిర్మించిన రైతు వేదికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తే ఒక్కొక్క రైతు వేదిక వద్ద కనీసం 10 మంది రైతులు కూడా లేకపోవడం గమనహర్హమన్నారు. రాష్ట్రంలో సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని గట్టి ఎక్కించడానికి పలువురు నిపుణులతో సలహాలు తీసుకొని బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ 11 విడతలు రైతుబంధును రైతుల ఎకౌంట్లో వేసేవారన్నారు. వరి నాట్లు కంటే ముందు వేసే రైతు బందును రెండు విడతలు కాంగ్రెస్ పార్టీ ఎగ్గొట్టిందన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును కేంద్ర ప్రభుత్వం కూడా ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బోగస్ మాటలు చెబుతుందన్నారు. ఎన్నికల్లో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికి అమలులో మాత్రం





తూతూ మంత్రంగా చేసిన మాట వాస్తవం కాదా ?..2023 నవంబర్లో వేయవలసిన రైతుబంధు నగదు ను కాంట్రాక్టర్ జోబులు నింపడానికి వేసింది మాట వాస్తవం కాదా అని ముఖ్యమం త్రిని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా ముఖ్యమంత్రి శు ద్ధపూస మాటలు కట్టబెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

**-గురుకులాలలో వసతులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం**

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలికల గురుకుల కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గత ప్రభుత్వంలో గిరిజన బాలికల గురుకుల కళాశాలకు చుట్టూ ప్రహరీ, అదనపు భవనానికి సుమారు 5 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్ధాంతరంగా ప్రారంభ దశలోనే నిలిచిపోయాయని, కాంట్రాక్టర్లు అధికంగా పర్సంటేజ్లు ఇస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లిస్తున్నారని, అధిక పర్సంటేజీలు ఇవ్వకపోయేసరికి అసంపూర్తిగా నిర్మాణాలు ఆగిపోయి పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయన్నారు.రాష్ట్రంలో ప్రజా పాలన కాదని పర్సంటేజీ పాలన నడుస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు కీలకమైన మంత్రులు ఉన్నప్పటికీ 18 నెలలుగా పేద విద్యార్థులకు వరంగా నిలిచిన గురుకు లాలను పట్టించుకోకపోవడం దారుణం అని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభు త్వం గురుకుల విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయి నపల్లి సుధాకర్ రావు, మాజీ ఎంపీపీ సున్నం లలిత, వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, నాయకులు భారత రాంబాబు, కొత్తూరు వెంకటేశ్వరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, అప్పారావు, గోపీనాథ్, రాంబాబు, పుల్లారావు, జమలయ్య, లక్ష్మణరావు, నర్సారెడ్డి, మాజీ సర్పంచులు, ఉపసర్పంచ్లు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# మత్తుతో జీవితం చిత్తు....!

**-షైన్ హైస్కూల్ విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ**
**-బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న**





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మాదక ద్రవ్యాలతో జీవితం చిత్తు అవుతుందని, వీటికి దూరంగా ఉండాలని బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బోనకల్ లో గురువారం స్థానిక పోలీసులు, షైన్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ నుండి పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారం నిర్వహించి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం కరోనా వైరస్ కంటే అత్యంత భయంకరమైనదని అన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, చెడు స్నేహాల వల్ల మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. డ్రగ్స్ వినియోగంపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన నిశ్చింతంగా పరిశీలించాలని మాదకద్రవ్యాలు అమ్ముతున్న వినియోగిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు...ఆరోగ్యమే ముద్దు!

**- మత్తు వదిలితేనే భవిత,- వైరా ఏసిపి రెహమాన్**







**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
దేశ భవితకు ఆయువుపట్టుగా, బలమైన శక్తిగా నిలవాల్సిన యువత... ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకుంటోందని వైరా ఏసిపి రెహమాన్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వైరాలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.నేటి యువత ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.మత్తు పదార్థాలను తరలించే వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మమత ఎస్సైలు పి రామారావు,రతన్ ప్రసాద్,సాయిరాం,పాల్గొన్నారు.

# సిపిఐ రైతు సంఘం నాయకులు స్వరాజ్యరావు ప్రథమ వర్ధంతి

**-చిత్రపటానికి నివాళులర్పించిన సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు**



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**
సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు చింత స్వరాజ్య రావు ప్రథమ వర్ధం తిని గురువారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంక టేశ్వర్లు స్వరాజ్యరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వరాజ్యరావు విద్యార్థి దశలోనే సిపిఐ ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఐ పార్టీలో చేరారని, పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలకు నేతృత్వం వహించారని తెలిపారు. అహర్నిశలు సిపిఐ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసారని,ఆయన మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు.నిజాయితీకి మారుపేరుగా స్వరాజ్య రావు పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన ఆశయాల సాధన కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లంకి మధు, ఎస్కె చాంద్ పాషా, చేరుకుమల్లి రాజేశ్వర రావు, అనుమల్ల అశోక్, కొండా వీరయ్య, తాత నరసింహారావు, రామకృష్ణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ పోలీస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**
మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్ పి ఆర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రజలకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పాల్వంచ పోలీసు వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ పి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం విధ్వంసక ప్రభావాన్ని, అది శరీరానికి హాని కలిగించడమే కాకుండా కుటుంబాలను,సమాజాలను నాశనం చేస్తుందన్నారు. మాదకద్రవ్య వ్యసనానికి వ్యతిరేకంగా, ముఖ్యంగా సమాజంలో యువతరం మాదకద్రవ్యాల ఆకర్షణను నిరోధించాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో పాల్వంచ సిఐ కె సతీష్, ఎస్ఐ కె సుమన్, ఐ జీవన్ రాజు, దేవ్ సింగ్, కళ్యాణి, సిబ్బంది, తహశీల్దార్ ప్రసాద్ , ఎక్సైజ్ సిఐ ప్రసాద్, వారి సిబ్బంది, కేటిపిఎస్ ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ కిరణ్, ఫారెస్ట్ సిబ్బంది, కేఎల్ఆర్ , అనుబోస్, కృష్ణవేణి కాలేజీల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలిద్దాం










**ప్రతి ఒక్కరూ సైనికుల వల్లే పని చేయాలి**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**జెండా ఊపి ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

**భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్ధినీ,విద్యార్థులు,అధికారులు**

**ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్**

**శాంతి భద్రతల పరిరక్షణ, డ్రగ్స్ ను నివారించడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం**

**జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్**



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ ర్యాలీని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం క్లబ్ లో భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటుచేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ రోహిత్ రాజు ,జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణ,పరిసర ప్రాంతాల్లోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా జిల్లా ఎస్పీ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారినపడి యువత తమ అమూల్యమైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కేవలం యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా నిత్యం అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మన జిల్లాను మాదకద్రవి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదా ద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో కృషి చేస్తున్న మన జిల్లా పోలీసు శాఖ కృషి అభినందనీయం అని తెలిపారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా ర్యాలీకి హాజరైయన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సే నో టు డ్రగ్స్ ఎస్ టు లైఫ్ నినాధంతో ప్రతిజ్ఞ చేస్తూ.. మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించాల న్నారు. జిల్లా అధికారులుగా పనిచేస్తున్న తాము డ్రగ్స్ నకు సంబంధించి ఎలాంటి పరీక్షకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి ఒక సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. గంజాయి లాంటి మహమ్మారిని నిర్మూలించడంలో దేశంలోనే నెంబర్‌వన్‌గా మన జిల్లా నిలుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంతోమంది గంజాయి లాంటి డ్రగ్స్ మూలంగా తమ జీవితాలను కోల్పోకుండా జిల్లా ఎస్పీ సారథ్యంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషి అనిర్వచనీయం అని ప్రశంసించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్‌గా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎక్సైజ్ డిఎస్పీ కరంచంద్, బిల్లా సంక్షేమ అధికారిని లెనినా కుమారి, కొత్తగూడెం ఎఫ్ డిఓ కోటేశ్వరరావు, కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓసి విస్తరణ భూసేకరణ గ్రామ సభ నిర్వహించిన ఎస్‌డిసి





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరులో ఓసి విస్తరణ లో భాగంగా మణుగూరు రెవిన్యూ గ్రామం భూసేకరణ కొరకు మణుగూరు హెచ్‌ఓ కొమ్ముగూడెం కమ్యూనిటీ హాల్ లో గ్రామ పెద్ద కంగాల భిక్షం అధ్యక్షతన గ్రామ సభ్యులు సున్నం మంగయ్య, చందా నాగేష్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (భూసేకరణ),యూనిట్ –2 పాల్వంచ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.సుమ, మణుగూరు ఓసి విస్తరణ భూసేకరణ ఆవశ్యకత, ప్రజాపయోగం గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ ఓసి విస్తరణ లో భూమి కోల్పోతున్న నిర్వాసితులకు ఎకరానికి రూ 22,లక్షల 50 వేలు నష్టపరిహారం ఇస్తామని అదేవిధంగా, ఆర్ అండ్ఆర్ ప్యాకేజ్ రూ 5.5 లక్షలు, గవర్నమెంట్ భూమిలో ఉన్న గిరిజనులకు పూర్తీ ప్యాకేజ్, గిరిజనేతలకు రూ 11లక్షల 25వేలు ఇస్తామని తెలియజేశారు. అర్హులైన భూనిర్వాసీత కుటుంబాలలో ఉన్న నిరుద్యోగులకు కనీష వేతనం తగ్గకుండా వారికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇచ్చి ఓసి లో ఉపాధి కల్పిస్తారని తెలియజేసారు. అదేవిధంగా అట్టి భూమిపై ఏమైనా చెట్లు, బోరు, బావి, కట్టడాలు ఏమైనా ఉంటే సంబంధిత డిపార్ట్మెంట్ నుండి వాల్యుయేషన్ తెప్పించి అదనంగా ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా చెరువు పై ఆధారపడిన అర్హులైన మత్యాకారులకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ క్రింద రూ 5.5 లక్షలు ఇస్తామని తెలియజేశారు. ఐటీయి విషయాలను గ్రామ పెద్దలు, గ్రామస్తులు క్షుణంగా ఎస్‌డిసి చెప్పిన విషయాలను విన్న వెంటనే ఓసి విస్తరణకు మా భూములు ఇచ్చుటకు మేము పూర్తీ స్థాయిలో అంగీకరిస్తున్నామని అందరూ చేతులెత్తి సభాముఖంగా ఆమోదం తెలియజేస్తూ సంతకాలు చేసారు. ఈ గ్రామ సభలో మణుగూరు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ మణుగూరు, సింగరేణి అధికారులు, ఎస్‌డిసి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాత్రి వేళ ఆగంతుల హాల్ చల్ ..

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** రాత్రి వేళ ఆగంతుల హాల్ చల్ ఎక్కువైనట్లు తెలుస్తుంది. ఇల్లందు నియోజకవర్గంలోని ఓ మండలంలో కొందరు ముఠాగా తయారై గ్రామాల రహదారుల్లో కాపు కాచి హాల్ చల్ చేస్తున్నట్లు తెలిసింది. ఇసుక, పశువుల రావణానను టార్గెట్ గా పెట్టుకొని పోలీసులకు మించి వాహన తనికీలు చేస్తున్నట్లు వినికిడి. వీరి తాకిడికి జనం లబోదిబో మంటున్నారు. మేము పోలీసులకు ఫోన్ చేసేదాకా చేయొద్దు, ఆ తర్వాత మీరే ఇబ్బంది పెడతారంటూ కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు అన్న చందంగా వ్యవహరిశ్తున్నారని తెలుస్తుంది. పగలంతా చిరు వ్యాపారాలు చేసుకొంటూ రాత్రి కాగానే రహదారుల కాపలాదారులుగా తయారయ్యారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తోలే ట్రక్కుకర్లను కూడా వదలకుండా ముక్కు పిండి వాసులు చేసి జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. వీరంతా ప్రజా సేవ సేసేట్టుగా మాట్లాడుతూ అందినకాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. వీరిని చూసి సీనియర్లు కూడా నోరుమూసుకుని ఉంటున్నారు. నేను పాలనా నాకు నమస్తే పెట్టావా అంటున్నారంటే వీరి భారీ తెగింపు ఇంతకు చేరిందో అర్థమయ్యే పరిస్థితి వచ్చింది. ఒక పేపరో, ఒక టీవో పట్టుకొని మాకు మించిన వారు లేరంటూ అర్ధరాత్రి బరితెగించి తిరుగుతున్నట్లు సమాచారం. వీరందరికి పెద్ద వారమంటూ మరికొందరు అండగా ఉన్నారని తెలిసింది. ఒక ఇసుక ట్రాక్టర్ ఐతే మనిషికో వెయ్యి, పశువుల వాహనం ఐతే ఐదేసి వేలు ఇవ్వాల్సిందేనని బెదిరిస్తూ తిరుగుతున్నారని విమర్శలు వస్తున్నాయి. అక్రమం జరిగితే పత్రికల్లో రాయాల్సినవారే అక్రమార్జనకు పాల్పడితే ఎట్టా అంటూ అక్రమార్కులు నోటిమీద వేలేసుకుంటున్నారు. ఒక రోజైతే ఒకే కానీ.. రోజు ఇదే తంతా అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పోలీసులైన వీరిపై దృష్టి సారించకుంటే వారిపై కూడా ప్రజల్లో నమ్మకం లేకుండా పోయేల కనిపిస్తుందని అంటున్నారు. చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకునే వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఇద్దరు వేటగాళ్లు అరెస్ట్...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)..** 8 గేదెలు మృతి చెందడానికి గల కారకులైన వేటగాళ్లను గురువారం అన్నపురెడ్డిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన పలువురి పాడి రైతుల 8 గేదెలు విద్యుత్ షాక్ గురై మృతి చెందాయి. జూన్ 16వ తేదీ వెంకటాపురం గ్రామానికి చెందిన మడి మురళి ఫిర్యాదు చేశారు. కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహిమాన్ ఆదేశాల మేరకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలతో అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పెంట్లం గ్రామానికి చెందిన తాటి నాగేంద్రబాబు, తాటి నాగరాజు లను వేటగాలుగా గుర్తించి గురువారం వారి ఇంటి వద్ద అరెస్ట్ చేశారు నిందితులు వేటాడే ఉద్దేశంతో బైండింగ్ వైరు ఉపయోగించి సమీపంలోని విద్యుత్ ట్రాన్సార్కు కనెక్ట్ చేసి కొంత దూరం వరకు వైరు బిగించి ఉంచామని , అమర్చిన వైరకు గేదెలు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందాయని దర్యాప్తులో తేలిందని తెలిపారు. నిందితుల నుండి ఉచ్చుకు బిగించిన వాడిన నాలుగు కేజీల ఇనుప బైండింగ్ వైరు, ఒక కటింగ్ ప్లేయర్, 20 ఎదురు కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ సిహెచ్ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ను సర్కిల్ ఇన్స్పెక్టర్ అభినందించారు. అడవి జంతువులను వేటాడిన, ఉచ్చులు అమర్చిన చట్టరిత్య నేరమని, అడవుల్లో విద్యుత్ అమర్చితే మనుషులు, పశువులు, అడవి జంతువులకు ప్రమాదాలు సంభవిస్తాయని, ఇలాంటి చర్యలకు పాల్పడితే వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్, ఐపిఎస్ 1952 సెక్షన్ కింద తీవ్ర శిక్ష అర్హులవుతారన్నారు. అటవీ ప్రాంతాల్లో సందేహాస్పదమైన ఏమైనా గమనించినప్పుడు తక్షణమే పోలీసుల సమాచారం ఇవ్వాలని కోరారు.

# పలువురు జ్ఞాపకార్థంగా పంచాయతీ కార్యాలయానికి శవ పేటిక అందజేత



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మల్లెల మడుగు పంచాయతీ పరిధిలో శవ పేటిక లేక గ్రామంలో ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం స్థానిక పెద్దలు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గం బాల నరసయ్య ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ ను పలురు జ్ఞాపకార్థం దాతలు సర్గం పెద సాయన్న, సర్గం లింగయ్య, సర్గం మల్లయ్య నపకర్దంమై వారి వారసులు సర్గం భద్రయ్య, మంగి గౌరమ్మ(మంగి మల్లయ్య:లేటు)మల్లెలమడుగు గ్రామ పంచాయితికి శవ పేటికశీతల శవ పేటికను మల్లెలమడుగు కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ , కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### గుండాల ఎస్ఐ సైదా రాహుఫ్




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గుండాల ఎస్సై సైదా రాహుఫ్ అన్నారు. గురువారం స్థానిక గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థుల తో మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విచ్చలవిడిగా వాడుతున్న మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకం అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారరాదని, మత్తుపదార్థాలకు అలవాటు కావడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని చివరకు ప్రాణాంతకం అవుతాయని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవద్దని వాటిని సేవించడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు – సిఐ నాగరాజు



**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మండలం, వినాయకపురం లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు అశ్వారావుపేట సీఐ పింగళి నాగరాజు తన సిబ్బందితో చర్యలు చేపట్టారు. రద్దీగా ఉండే అశ్వారావుపేట, భద్రాచలం రహదారి ఇరువైపులా రోడ్డుకు అనధికార స్టాల్స్, షాపులు తీయించి క్లియరెన్స్ చేశారు. రాకపోకలలో యాక్సిడెంట్లు అవ్వకుండా ట్రాఫిక్ జామ్ అవ్వకుండా, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట ఎస్ఐ అఖిల ఉన్నారు.

# రైతు భరోసా నిధుల జమ కావడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

### మంత్రి తుమ్మలను సన్మానించిన దమ్మపేట రైతు నాయకులు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో, దమ్మపేట మండలానికి చెందిన రైతు నాయకులు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గండుగులపల్లి గ్రామంలోని మంత్రి నివాసానికి వచ్చిన రైతులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు తుమ్మల నాగేశ్వరరావు మంత్రి కావడం ఎంతో ఆనందకరమని ఆయన అనుభవం, విజ్ఞానంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతోందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులను అర్థం చేసుకునే నేతగా ఆయన నిలుస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు మద్దతుగా, వారి భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తున్న మంత్రి తుమ్మలపై రైతులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ, ప్రతీ రైతు ఇంటిలో ఆనందం నింపుతున్నామని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఫలితంగా రైతులకు ఉపయోగం కలగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రావు గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోగం



### ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రిజిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ చేతుల మీదుగా జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారు. జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓగా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా



విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే వృత్తి విద్య విభాగంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమస్థానం సాధించడంలో డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కృషి ఎనలేనిదని కమిషనర్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆకాంక్షించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు అధ్యాపకులు సంపత్ కుమార్ ,పద్మావతి,స్వరూప ,ఉమాలక్ష్మి ,ఆనంద్ బాబు , బాలకృష్ణ ,శ్రీనివాస రావు ,రత్నం, గరుడాచలం,భూక్యా మాన్ సింగ్, లక్ష్మి ప్రసన్న, హేమలత ,సోమేశ్ లు ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# సీతక్క వెంకటాపురం మీదుగా రా అక్కా..

### నేడు చర్లలో మంత్రి సీతక్క పర్యటన

### ఎక్కడికక్కడ నిలిచిన లారీలు

### తీవ్ర ఇబ్బందుల్లో ప్రయాణీకులు

### బస్సులు రాక రెండు రోజులు





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** సీతక్క వెంకటాపురం మీదుగా చర్లకు రా అక్క అని అటు వెంకటాపురం ఇటు చర్ల మండల ప్రజానీకం కోరుతున్నారు. కనీసం మంత్రి రావడానికైన రోడ్డు ఖాళీ ఉందా? అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రెండు మూడు రోజులుగా చర్ల వెంకటాపురం ప్రయాణం చెయ్యడానికి నానా ఇబ్బందులూ పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... రెండు రోజులుగా వెంకటాపురం మండలానికి బస్సులు నిలిపి వేశారని కనీసం సొంత వాహనలపై ప్రయాణించాలంటే ఇసుక లారీలు దారి ఇవ్వడం లేదని, దారిపొడవునా ఎక్కడ చూసినా ఇసుక లారీలు నిలిచిపోయాయి ఉన్నాయని ఇదేం దుస్థితి అంటూ మండిపడుతున్నారు..ఓ వైపు ప్రజలు నానా అవస్థలు పడుతుంటే అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రభుత్వ మంటే ఇసుక ర్యాంపులు నడుపుకోవడమేనా ప్రశ్నిస్తున్నారు. ఏజెన్సీలో ఇసుక రీచ్‌లు ప్రజారవాణాపై ప్రభావం చూపుతున్నాయని, సాధారణ వాహనాలతో పాటు అత్యవసర సేవలు అందించే అంబులెన్సులకు కూడా ఇసుక లారీలు దారి ఇవ్వడం లేదని ఈ కారణంగా ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా యని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజా రవాణా కంటే ఇసుక ర్యాంపు లే ముఖ్యమా... ఆర్టీసీ బస్సులు నిలిపివేసి మరి ఇసుక ర్యాంపులు నడుపుకోవడామే ప్రజా సంక్షేమమా అని ప్రశ్నిస్తున్నారు. నేడు చర్ల మండలంలో పర్యటించనున్న మంత్రి సీతక్క వెంకటాపురం మీదుగా చర్ల వస్తే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా చూడవచ్చునని ప్రజలు అంటున్నారు.

# కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

### ఆదివాసీ యువతకు వాలీబాల్ కిట్లు కుటుంబాలకు దోమతెరలు పంపిణీ

**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కరకగూడెం మండలంలోని అశ్వాపురంపాడు వలస ఆదివాసి గ్రామము ,అనంతారం గ్రామములో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ ఈ ప్రోగ్రాం అనంతరం యువతకు వాలీబాల్స్, వారి కుటుంబాలకు దోమతెరలను (ఎన్జీవో సహకారంతో) అందజేశారు. అనంతరం ఏడుల్లబయ్యారం సిఐ వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలన్నారు. అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు. యువత,పిల్లలు




విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు,జైలు పాలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్ఐ పివిఎన్ రావ్ , స్పెషల్ పార్టీ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళు ఈ డోలీ మోతల కష్టాలు ?

### ప్రభుత్వాలు మారినా తీరని డోలీ మోతలు

### వలస ఆదివాసి ప్రజలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు

### గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి - సీపిఎం డిమాండ్

**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** వలస ఆదివాసిలకు డోలీ మోతల కష్టాలు తీరనీ వ్యథ గానే కొనసాగుతున్నాయని సీపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు విమర్శించారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనీ వారు తీవ్రంగా దయబెట్టారు. వారిని ఓటు బ్యాంకు గానే చూస్తున్నారనీ వారికి కనీస సౌకర్యాలు విద్యా, వైద్యం లాంటివి కూడా తీరని మిథ్య గానే కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల క్రితం పొట్ట చేత పట్టుకుని ఈ ప్రాంతానికి వలస వచ్చి స్థిర జీవనం కొనసాగిస్తున్నారు అయినా వారు ఈ దేశ పౌరులేననీ వారన్నారు. వారికీ ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం లో తీవ్రంగా వివక్షత చూపుతున్నారనీ వారు వాపోయారు. తక్షణమే ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



# సోలార్ మోడల్ హౌస్‌ను ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్లు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 10.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ 3 ఇంక్లైన్ వద్ద నూతనంగా నిర్మించిన సోలార్ మోడల్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ,ఎం), ఎల్.వి సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు( ప్లానింగ్, ప్రాజెక్ట్స్) చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ,ఎం)మాట్లాడుతూ సోలార్ మోడల్ హౌస్ ను దాదాపు రూ 37 లక్షల వ్యయం తో నిర్మించామని, సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ ఎక్కడెక్కడ ఉన్నాయి వాటి విస్తీర్ణం అలాగే వాటి వివరాలను తెలియజేస్తుందన్నారు. అదేవిధంగా హౌస్ లో ఆర్జి. 3 ఓసి ఓబి డంపు పై ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్లాంట్ అలాగే ఎస్టిపిపి లో ఐదు మెగా వాట్స్ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ అలాగే నూతనంగా నిర్మించబోతున్న 22.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ వివరాలను పూర్తిగా విశ్లేషించుటకు అనువుగా ఉండేలా ఈ నిర్మాణాన్ని చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ ఎనర్జీ జి.ఎస్.జానకి రామ్, జిఎం(ఈ,ఎం) వర్క్ షాప్, ఎనర్జీ మేనేజ్మెంట్ పి. ఫిటజ్జెరాల్డ్ జేసురత్నం, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి జక్కుల గట్టయ్య, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేందర్ బాబు, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం( ఫైనాన్స్) కే. హన సుమలత, డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఈ,ఎం) ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, ఇతర విభాగాల అధిపతులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫారమ్-16 పత్రాలను అందజేసిన జిఎం షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జనరల్ మేనేజర్ షాలేం రాజు ఆధ్వర్యంలో ఫారమ్-16 పత్రాలను వి భ ా గా ధి ప తు ల ు, ఉద్యోగులకు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. ఏరియాలో ఫారమ్-16 పత్రాలు మిగతా ఏరియాల కంటే ముందుగానే జారీ చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. పత్రాలు అందుకున్న అనంతరం ఉద్యోగులు తమ ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటిఆర్) ఫైల్ చేసుకోవడాన్ని సమయానికి నిబద్ధంగా పూర్తి చేయాలని, తద్వారా ఆదాయపు పన్నుశాఖ నుండి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ కే సూర్యనారాయణ రాజు, ఏజిఎం (ఫైనాన్స్) కే హనసుమలత, డిజిఎం(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డివై పిఎం హరీష్ గోవర్ధన, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, జిఎం ఆఫీస్ ఏఐటియూసి పిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన జె బి శౌరి



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెంలోని కూలీలైన్‌లో పండ్లు, కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిపై సింగరేణి యాజమాన్యం వారు మరియు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల రోడ్డుపై బిక్షాటన చేసే పరిస్థితికి వచ్చిందని టిపిసిసి సభ్యులు జేబీ శౌరి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ క్రమంలో వారి సమస్యలను పరిష్కరించాలని గురువారం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. చిరు వ్యాపారస్తుల సమస్యల పై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని శౌరి తెలిపారు.

# సేవాతత్పరత కలిగిన వ్యక్తి వంగళ శ్రీనివాస్

### ఆయన అకాల మరణం సంస్థకి తీరని లోటు- జిఎం షాలేం రాజు

### శ్రీనివాస్ కి సంతాప సమావేశం ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యం



**కొత్తగూడెంసింగరేణి, సూర్య(మేజర్‌న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలో, జనరల్ మేనేజర్ షాలెం రాజు అధ్యక్షతన, జీఎం కార్యాలయం, విభాగాధిపతులు, అన్ని విభాగాల ఉద్యోగుల సమక్షంలో సెక్యూరిటీ ఆఫీసర్ వంగళ శ్రీనివాస్ కి గురువారం సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థకు దాదాపు 37 సంవత్సరాలుగా విశ్వాసపూర్వకంగా, నిబద్ధతతో సేవలందించిన వంగళ శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ గా జూన్ 23వ తేది అనారోగరీత్యా మరణించారు. కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ సిబ్బంది, అధికారులు మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, శ్రీనివాస్ క్రమశిక్షణ, చిరునామాగా నిలిచిన వ్యక్తి అని సేవాతత్పరత కలిగిన వాడని ఆయన అన్నారు. ఆయన చూయించిన సేవా ధర్మం, సమయపాలన, సహోద్యోగులతో కలిసికట్టుగా పనిచేసే తీరు సంస్థలో అందరికీ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయన ఆకస్మిక మృతి సంస్థకు తీరనీయని లోటు అని పేర్కొంటూ వారి ఆత్మకు శాంతి కోరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఉద్యోగులందరూ వారి వారి ఆరోగ్యాలను పై శ్రద్ధ కలిగి అనారోగ్యాలకు గురికాకుండా చూసుకోవాలని అన్నారు.ఈ శోక సందర్భంలో, కొత్తగూడెం ఏరియాలోని అన్ని విభాగాల తరపున, సంస్థ తరపున, శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, సన్నిహితులకు హృదయపూర్వక సానుభూతిని తెలియజేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం, బలాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం(ఫైనాన్స్) కే హన సుమలత, డి.జి.యం.(పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిఎం ఆఫీస్ ఐఎన్టియూసి పిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి దర్తి అబా జన్ జాతీయ గ్రామ్ అభియాన్ సదస్సులు





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రధాన మంత్రి జన్ జాతీయ గ్రామ్ సదస్సులలో భాగంగా మండలపరిధిలోని బంగారు చెలక గ్రామ పంచాయతీ కార్యాలయములో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో చింతపెంటిగూడెం, బంగారుచెలక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ గ్రామ సదస్సును గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి హుసేన్ (ఏఈఈఐబి) అదేక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభ, సదస్సు లో ఐటిడిఏ ప్రత్యేక అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వము,భారత ట్రైబ్యుల్ మినిస్టర్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో 130 గ్రామ పంచాయతిలకు ఎంపిక చేసి పి ఓ ఐటిడిఏ ఆదేశానుసారము గ్రామ సదస్సులు నిర్వహించవలసినదిగా ఆదేశించారని, మండల అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగినది అని తెలియజేసియున్నారు.ఈ సదస్సుకు ఎంఆర్ఓ రామకృష్ణ, ఎంపీడీఓ టి అంకుబాబు, ఏఈఓ పవన్ , మెడికల్ డాక్టర్ సిబ్బంది, ఏపిఎం రాజు హాజరైయ్యారు. ఆర్ఐ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి యన్ హరీష్, మీ సేవ సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు. ఈ సదస్సులు ఈనెల 15 నుండి 30 వరకు నిర్వహించ బడునని, మారుమూల ప్రజలు, గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం







### అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి యువత,విద్యార్థులు దూరంగా ఉండాలని అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కవిత అన్నారు. కొత్తగూడెం లో ఉన్న శ్రీ రామచంద్ర ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జూన్ 26, అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగ జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగ ఉంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాటుకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపెద్ద సమస్యగ మారిందని ముఖ్యంగ యువత వాటి భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తమరావు,డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సాహితీ, పావని, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.పద్మ, డి.రమేష్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.పూర్ణ, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ చందర్ రావు, డా.ఎన్. శ్రీదేవి, పి.శ్రీనివాసరావు, న్యాయవాదులు ఎండి సాధిక్ పాషా, మారపాక రమేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**-దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూలై 7**
**-ప్రవేశ పరీక్ష జూలై 13**
**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్- కమ్-మెయిన్స్) కోచింగ్ ప్రోగ్రాం కొరకు 2025-26 సంవత్సరమునకు తెలంగాణ లోని 33 జిల్లాల నుండి ఎస్సీ, ఎస్టీ, బిసి, బిసి- ఇ దివ్యాంగ నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 7 వ తేదీ లోపు తమ అప్లికేషన్స్ ను సమర్పించాలని కోరారు.దరఖాస్తు దారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరంనకు 3 లక్షలకు మించరాదని, ఏదైన గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై యుండవలెనని, ఇది ఫుల్ టైం రెసిడెన్షియల్ కోర్స్ టి.జీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ నందు 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రాం కావున దరఖాస్తు దారుడు ఉద్యోగిగా ఉండరాదని తెలిపారు. ప్రవేశ పరీక్ష జూలై 13 న నిర్వహించడం జరుగుతుందనీ,ఎంట్రన్స్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియం లో ఉంటుందని, సమయం, పరీక్ష కేంద్రం, హాల్ టికెట్స్ డౌన్ లోడ్ విషయాలు తదుపరి తెలియ జేయడం జరుగుతుందని తెలిపారు.ఇతర సమాచారం కొరకు TGSC Study Circle, Hyderabad వారినిగాని,040%-%23546552, 8121 626423 9032077276 నెంబరు ను సంప్రదించాలని కోరారు.

# మండల ప్రజల చెంతకు రాములన్న..అడుగడుగున ప్రజల నీరాజనం

**-అభిమానాన్ని చాటుకుంటున్నా మండల అభిమానులు**
**-పలు కుటుంబాలకు పరామర్శ, అండగా ఉంటానని భరోసా**
**-బాధిత కుటుంబానికి బియ్యం వితరణ..మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 26)సింగరేణి మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.తమ నాయకుడి రాకతో ఆనందోత్సవంలో అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.గురువారం మండల పరిధిలోని వెంకటియా తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.భాస్కర్ దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించి,50కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడొత్ గోపాల్ నాయక్ సోదరుడి కుమారుడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.జర్పుల లాలు ఇంట్లో తేనేటివిందు ను స్వీకరించారు.ఈకార్యక్రమంలో వారి వెంట




వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లా నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ లు బానోత్ శంకర్, భూక్య రంగారావు, గుగులోతు భగవాన్ లాల్, ఇస్లావత్ కృష్ణ, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ నాయక్, నాయకులు అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాస్, అజ్మీర వీరన్న, జాల సాంబ, కదారి ఉపేందర్,బుజ్జి,బానోత్ బాలు నాయక్, మాలోత్ శోభన్ బాబు, డాక్టర్ బాబులాల్, జర్పుల జగన్, ఆంగోతు రవి కుమార్, బానోత్ ప్రేమ్ కుమార్, బానోత్ వెంకట్రాం, బానోత్ రమేష్, డిష్ రవి, గుగులోత్ శ్రీను, భూక్య కిషోర్, గూగులోత్ సోనియా తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తిహక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

**-కార్పొరేట్ సెలూన్ షాపులను వెంటనే తొలగించాలి, -నాయి బ్రాహ్మలను షెడ్యూల్డ్ కులాల్లో చేర్చాలి**
**-నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్**
**-బి.జే.పి ఎం.పి ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేత**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రజాసేవలో భాగంగా అనాదిగా సమాజంలో కుల వృత్తిని కాపాడుకుంటూ వస్తున్నటువంటి నాయి బ్రాహ్మణులకే తమ కులవృత్తి హక్కులు చెందేవిధంగా సహకరించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఖమ్మం వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... కులవృత్తుల వారికి ఎల్లప్పుడూ బిజెపి తన సహకారం అందిస్తుందని, కులవృత్తులను కొల్లగొట్టే కార్పొరేట్ సెలూన్ లకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా కులవృత్తులు చేతివృత్తులపై ఆధారపడిన వారికి తమ పార్టీ అండగా ఉంటుందని, కులవృత్తులకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసే కార్పొరేట్ సెలూన్ లకు తాము వ్యతిరేకమన్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ



సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులను షెడ్యూల్ కులాలలో చేర్చాలని, పేటెట్ హక్కు కల్పించాలని, జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణులకు భావన నిర్మాణం కోసం ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని, కులవృత్తుల రక్షణకు ప్రత్యేక జీవో తీసి వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలి..

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు**



**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**

సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి, త్వరితగతిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు కోరారు.గురువారం తెలంగాణ రైతు సంఘం బృందం ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం కామేపల్లి సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సీతారాం ప్రాజెక్ట్ పెండింగ్ పనులన్నీ వెంటనే పూర్తి చేసి ఉమ్మడి జిల్లా రైతాంగానికిసాగునీరు,తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి కాకముందే ఆర్భాటంగా సాగర్ కెనాలకు నీటిని విడుదల చేసి రెండు రోజులు కాకముందే నిలిపి వేసిందని విమర్శించారు.గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో పూర్తయిన పనులను కొనసాగించకుండా నిలిపివేయడం మరి విడ్డూరంగా ఉందని అన్నారు.కామేపల్లి మండలంలో సీతారాం ప్రాజెక్ట్ నిర్మాణానికి 2019లో 516 ఎకరాలను రైతులు వద్ద నుండి స్వాధీనం చేసుకొని నేటి వరకు బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని ఆరోపించారు. ప్రస్తుత ధర ప్రకారం బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘ జిల్లా నేతలు చలపతిరావు,కృష్ణార్జున్ రావ్,దొండపాటి నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ,అంబటి శ్రీనివాస్ రెడ్డి,వజ్జా రామారావు బాధావత్ శ్రీను,జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**కల్లూరు సూర్య న్యూస్**



**జూన్ 26 :**

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు రూపొందిస్తుందని ఎక్స్ అఫీషియో ఇన్చార్జి, ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారి జి శివప్రసాద్ పేర్కొన్నారు. కల్లూరు మండలం లోని పెద్ద కోరుకొండి లో మత్స్య సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పెద్ద కోరుకొండి మధ్య పారిశ్రామిక సంఘం 2024 -25 సంవత్సరానికి 1434 ఫసిలి కిగాను 44290రూపాయలను ప్రభుత్వానికి చెల్లించారు. పెద్ద కోరుకొండి మత్స్య దళిత మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో గల చిన్న కోరుకొండి పంచాయితీలోని వెంపటి చిన్న చెరువు, చింతలచెరువు, పెద్ద కోరుకొండ లోని గంగ దేవుని కుంట, బండి కుంట, పెద్ద చెరువు, వెన్న వెల్లి లోని కోమటికుంట, ఊర చెరువు నల్ల చెరువు, తెలగవరంలోని తెలకవరం చెరువు లను పెద్ద కోరుకొండి మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగను ఉన్నాయి. జూన్ 30తో సొసైటీ గడువు ముగియటంతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి మరో సంవత్సరం పాటు గడువులు పొడిగించారు, ఈ సమావేశంలో సొసైటీ పరిధిలోని 259 మంది సభ్యులు పాల్గొన్నారు. సభ్యులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు తోటపల్లి వసంతరావు, తోటపల్లి పెద్ద సైదులు తోటపల్లి విష్ణుమూర్తి తడికమళ్ళ యేసుబు. బొల్లెపోగు రామకృష్ణ వినుకొండ పీటర్ వినుకొండ ఆశీర్వాదం వేల్పుల మహేష్, మురళీ గొర్రెపాటి రవికృష్ణ, కటుకూరి ఎమ్మెల్యే ఫిషరీస్ కార్పొరేషన్ నుండి బెనర్జీ బాబు తోపాటు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు

# "వంద"పడకల హాస్పిటల్ త్వరగా నిర్మించాలి

**-ఖాళీగా ఉన్న డాక్టర్, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి,**

**-ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత**





**వైరా సూర్య మేజర్ న్యూస్::**

వైరా నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల హాస్పిటల్ త్వరగా నిర్మించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. గురువారం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేశారు. ఐద్వా బృందం వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష, పిడియాట్రిషన్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, నర్సింగ్ సూపరెంట్ బి.సునీత, పేషెంట్లతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ బిల్డింగ్ కూలిపోయే స్థితిలో ఉందని, మహిళా డాక్టర్, హోమియోపతి డాక్టర్, వాచ్మెన్, నైట్ సెక్యూరిటీ గార్డు, స్వీపర్లు లేరని, ఆపరేషన్ థియేటర్, బాత్ రూమ్స్, మంచినీటి సౌకర్యం లేదని తదితర సమస్యలను ఐద్వా బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ హాస్పిటల్ బిల్డింగ్ శిధిలావస్థకు చేరిందని త్వరగా 100 పడకల ఆసుపత్రి నిర్మించాలని, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, నైట్ డ్యూటీ చేసే మహిళలకు రక్షణ కల్పించాలని, అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని, అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. హాస్పిటల్ వెనుక భాగంలో పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తుందని, తరుచూ పాములు సంచరిస్తున్నాయని, పారిశుధ్యం మెరుగు పరచాలని, వర్షాకాలం ప్రారంభమైందని డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఆరోగ్యం కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, పట్టణ కమిటీ సభ్యులు కంసాని మల్లికాంబ, బత్తుల ప్రమీల, మాదినేని రజిని, మాడపాటి సుజాత, దుగ్గిరాల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**-తప్పుడు పిర్యాదు పై చర్యలు సరికాదు**

**- ఐద్వా.. ఉమావతి**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 26)ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ పై సస్పెన్షన్ విధించటం విచారకమని దానిని వెంటనే ఎత్తివేయాయలని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ భార్యను వేధిస్తున్న ఎన్ఆర్ఐ సంబంధికులు ఇచ్చిన తప్పుడు పిర్యాదు అందుకోని తక్షణమే సీఐను సస్పెండ్ చేయటం తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. బాధితురాలు శ్రావ్య తన భర్త నవీన్‌రెడ్డి పై పిర్యాదు చేస్తే దానిని విచారించటం, భార్యభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చే క్రమంలో నవీన్‌రెడ్డి తల్లిదండ్రులు పోలీసులకు సహకరించక పోగా సీఐ పై తప్పుడు పిర్యాదు ఇచ్చారన్నారు. తప్పుడు పిర్యాదుపై సీఐ ను ఉద్యేశపూర్వకంగానే సస్పెన్షన్ చేసినట్లు కనపడుతుందని ఆరోపించారు.

సీఐ సస్పెండ్ చేయటంతో న్యాయం కోసం పోలీసు స్టేషన్ వెళ్లే మహిళలకు న్యాయం జరగదని అపోహ పడే అవకాశం ఉందన్నారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే తప్పు సరిదిద్దే ప్రక్రియ చేపట్టాలని కోరారు. బాధిత మహిళ శ్రావ్య కు న్యాయం చేయాలని లేకుంటే ఐద్వా అందోళన చేయనున్నట్లు తెలిపారు.

## మండల కేంద్రంలో మత్తుపదార్థాలపై ర్యాలీ నిర్వహించిన

**-వివిధ పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది**

**-యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు**

**-సబ్ ఇన్స్పెక్టర్ పి సతీష్**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వివిధ పార్టీల నాయకులు,పోలీస్ సిబ్బందితో సబ్ ఇన్స్పెక్టర్ సతీష్...యువకులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు సేవించడం వలన కలిగే అనర్థాలను యువకులు గ్రహించి నడుసుకోవాలని అవగాహన కల్పించారు. కలిసి నడిచిన యువకులతో మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ చేయించారు. యువకులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అవార్డుల కోసం సూక్ష్మ ప్రణాళికలు

**-ఎంపీడీఓ.యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీల అవార్డుల కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సూక్ష్మ ప్రణాళికలను సిద్ధం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ.యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. పంచాయతీల వారీగా 2023 -24 లో జరిగిన అభివృద్ధి పై ప్రగతి సూచికల గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ఏడాది లో జరిగిన అభివృద్ధి పనుల ప్రకారం అవార్డుల కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అన్ని శాఖల అధికారులు ఫార్మెట్ ప్రకారం కార్యచరణ చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు,రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పారిశుద్ధ్యం పట్ల ప్రజలను అప్రమతం చేయాలని,గ్రామాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు.మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ.మండల విద్యాశాఖ అధికారి.బి.చలపతిరావు, ఎస్సై సంతోష్,వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలి



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 26 :**

కల్లూరు మున్సిపాలిటీ పరి ధిలో ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ముం దస్తుగా సీజనల్ వ్యాధులు ప్రజల కుండా పూర్తి జాగ్రత్తలు తీసుకో వాలని సెంటర్ డివైడర్లు సెంట్రల్ లైటింగ్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని మున్సిపాలిటీ కమిషనర్ ని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఆదేశించారు.

## అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు స్ఫూర్తి తరపున ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు

**-స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు**



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 26 :**

స్థానిక స్ఫూర్తి ఫౌండేషన్ వారు తలపెట్టిన లిఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమ ంలో బాగంగా కల్లూరు మెయిన్ రోడ్ లో గల వర్షితా జ్యువలర్స్ ప్రో లంకా అప్పల నాయుడ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి నిరుపేద విద్యార్థులకు అందించమని సుమారు రూ 2000 విలువ కలిగిన స్టేషనరీ నోటు పుస్తకాలు పలకలు కుటుంబ సమేతముగా గురువారం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయము నందు ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి లంకా అప్పల నాయుడు సతీమణి లంకా సత్యవతి కూతురు చిరంజీవి హేమావర్షిణి, కుమారుడు చిరంజీవి అన్వేష్ లు స్టేషనరీ అందజేస్తారు లంకా అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా శుభాభివందనాలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల తండా గ్రామపంచాయతీ గిరిజన ఏజెన్సీ ప్రాంత నివాసి లాకావత్ భీముడు.తనకు ఉన్న వ్యవసాయ భూమి సాగు చేయుటకు ఉన్న సుడి ఆవు గురువారం ఉదయం 6 గంటలకు ఇంటి నుండి మేత మేయుటకు వదిలేశారు.సుమారు ఉదయం 7: 30 నిమిషాలకు గూగులోత్ హర్ష నర్సరీ వద్ద ఉన్న డిటిఆర్ ఎత్తుకు ఆవు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది.ఆవు విలువ సుమారు 80.000 ఉంటుందని లకావత్ భీముడు పేర్కొన్నాడు ఈ విషయం తెలుసుకున్న కొత్త లింగాల విద్యుత్ శాఖ సెక్షన్ ఏఈ ఎన్ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఆవును పరిశీలించారు.పై ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వారు తెలిపారు.రైతుకు జరిగిన ఆవు మృతి పట్ల నష్టానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం కామేపల్లి మండల పశువుల శాఖ డాక్టర్ నాగులు పంచినామా చేశారు వారితోపాటు లైన్ఇన్స్పెక్టర్ ఆశీర్వాదం. జూనియర్ లైన్మెన్ కుమార్. అండ్ మెన్ భద్రు.సురేష్. గాంధీ.గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జేవియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీ ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సి సి ఆధ్వర్యంలో జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సత్తుపల్లి నందు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి మాట్లాడుతూ ఇప్పటి యువత మాదకద్రవ్యాల వలన తీవ్రంగా ప్రభావితమవుతున్నారన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇవి మానసిక శారీరక ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తాయి.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి నిషిద్ధ పదార్థాల నుండి దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీ కన్వీనర్ వై మహేష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం బాలకృష్ణ డాక్టర్ మాధవి మరియు ఎన్ సి సి ఆఫీసర్ కె రవికుమార్ వైస్ ప్రిన్సిపల్ ఎస్ కె పీర్ సాహెబ్ మరియు అధ్యాపక అధ్యాపకేతర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## భూక్యా వీరభద్రం ని పరామర్శించినగిరిజన ఉద్యోగ సంఘాల రాష్ట్ర, జిల్లా నేతలు



**వైరా సూర్య మేజర్ న్యూస్::–** తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం ని వైరా సుందరయ్య నగర్ లో పరామర్శించిన గిరిజన ఉద్యోగ సంఘాల నేతలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టేస్టా రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శంకర్ నాయక్,ఇరిగేషన్ డిఇ తజావత్ వెంకట్రాం నాయక్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ హెచ్, బి, నాయక్ ట్రైబల్ డిపార్ట్మెంట్ హెచ్ఎం ఎల్ రాములు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా బిక్షపతి రాథోడ్ పరామర్శించి, రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోని , ప్రజా ఉద్యమంలో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు,

## రాష్ట్ర టీఎన్జీవో కార్యవర్గంలో జిల్లా నాయకులు




**సూర్య ప్రతినిధి ఖమ్మం**

గురువారం హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీఓ భవన్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా కి చెందిన టీఎన్జీఓ నాయకులు గంగవరపు బాలకృష్ణ జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్ ఇరువురి ని రాష్ట్ర కార్యవర్గం లో కి ఎంపిక చేశారు. గతం లో వీరు ఖమ్మం జిల్లా కార్యవర్గం లో కీలక బాధ్యతలు నిర్వహించినారు. రాష్ట్ర కార్యవర్గం లో కీలక పదవులు ఇచ్చి ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చినందు కు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కొణిదెన శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్, ముజీబ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం ఎన్నిక కాబడిన ఇరువురు పూర్తి స్థాయి లో ఉద్యోగుల కు అందుబాటు లో ఉంటారని తెలియజేశారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం.ఈ. బృందం





**ఖమ్మం (సూర్య బ్యూరో):** గురువారం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిర ఆధ్వర్యంలో డి.ఎం.ఈ. బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల లో వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు.గురువారం డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, విభాగ రూం, ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్, బాధ్యతా యుతమైన ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయాల కోసం విస్తృతంగా చర్చించారు.

రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు వున్నారు.

## హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**– అధికారంలో వచ్చి 18 నెలలు**

**– ఉమ్మడి ఏపీ , తెలంగాణ చరిత్రలో మైనార్టీ మంత్రి లేని ప్రభుత్వం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తన మేనిఫెస్టో లో అనేక హామీల ద్వారా అధికారంలో వచ్చి , 18 నెలలు గడిచిపోతున్న తన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బి ఆర్ ఎస్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ విమర్శించారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ , సోనియా గాంధీ , కర్గే లు ఓవైపు కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతలు , ముస్లిం మైనార్టీలకు తమ పార్టీ చేసిన , చేయబోతున్న అనేక పథకాల గురించి , ముఖ్యంగా కర్ణాటకలో తాము మైనార్టీల పట్ల అనుసరిస్తున్న అభివృద్ధికర విధానాల గురించి చాటి చెప్తుంటే తెలంగాణ రాష్ట్రం లో మాత్రం అందుకు వ్యతిరేకమైన పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , గత పది సంవత్సరాల క్రితం తెలంగాణలో ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కూడా మంత్రివర్గాలలో ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యం ఉండేదని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో ఇప్పటికీ 18 నెలలు గడిచిపోతున్న ఒక ముస్లిం మైనార్టీ మంత్రిగా లేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన తీరు తెన్నులు ఏ విధంగా ఉన్నాయో ప రాహుల్ గాంధీ , సోనియా గాంధీ , కర్గేలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది , కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లో తెచ్చిన ముస్లిం మైనార్టీల పట్ల నిర్లక్ష్యం పై ఆ పార్టీ అధిష్టానం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా షాది ముబారక్ పథకం కింద తులం బంగారం పంపిణీ చేస్తామనే వాగ్దానం అమలు ఎప్పుడూ చేస్తారని ప్రశ్నించారు. కే సీ ఆర్ సీ ఎం గా ఉన్న 10 ఏళ్ల లో ఇమామ్ , మౌజన్ లకు తలా 5000రూపాయలను ఎలాంటి ఆటంగం లేకుండా పంపిణీ చేశారు. మరో సారి అధికారం లో వస్తే 10 వేలకు పెంచి,ఇస్తామన్నారు. ఇదే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో చేర్చి , హామీ ఇచ్చి , ఏడాది దాటి పోతున్న అమలు చేయ కుండా ముస్లిం మైనార్టీల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తోందని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఇదేవిధంగా కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముస్లిం మైనార్టీలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికే టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన గురించి చర్చించుకుంటున్నారని , కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా వస్తే తప్ప రాష్ట్రంలోని పరిస్థితులు చక్కదిద్దబడతాయని ఆశిస్తున్నారని తెలిపారు. ఇదే సమయంలో ఖమ్మం జిల్లాలో ఇమామ్ , మౌజన్లకు సంబంధించి ఇస్తున్న 50000 రూపాయలు నిజమైన లబ్దిదారులకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇమామ్ , మౌజన్ల గా పనిచేసినవారు … పనిని మానివేసినా , వారి స్థానాలలో వేరే వారు పనిచేస్తున్నప్పటికీ పాత వారికే ఈ డబ్బులు వెళుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి , నిజంగా అర్హులైన , పనిచేస్తున్న ఇమామ్ , మౌజన్లకే ఆ డబ్బులు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండల పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు మరీదు పుల్లయ్య, అంతోటి రమేష్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని గురువారం స్థానిక ఎంపీడీవో ఆర్ రమాదేవికి వినతి పత్రం అందించారు. తమ డిమాండ్లను ప్రభుత్వాలు నెరవేర్చని పక్షంలో జూలై 9 నుండి దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పూజల రాములు, మంద నాగరాజు, షేక్ దస్తగిరి, అంతోటి నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, లింగయ్య, వై స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అణగ దొక్కిన పార్టీకి మాట్లాడే హక్కు లేదు



## - అంబేద్కర్ ఆశయాలను బీజేపీ మాత్రమే ఆచరిస్తోంది, -ఎమర్జెన్సీ రోజున ప్రజల హక్కులను రద్దు చేసిన కాంగ్రెస్‌కి దేశం క్షమించదు, -ఒక్కసారి అయినా ఆదివాసి వ్యక్తికి సీఎం అవకాశం ఇవ్వలేదేంటి? -జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి - మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్).**

"చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు, వర్తమానం లేకుండా భవిష్యత్తూ ఉండదు. ప్రజాస్వామ్యం అనేది ఓటు వేయడం మాత్రమే కాదు, అది హక్కుల పరిరక్షణ. అలాంటి ప్రజాస్వామ్యాన్ని గతంలో కాంగ్రెస్ పార్టీనే తొక్కింది. దేశం మొత్తం గడ్డకట్టిన రోజున %-% జూన్ 25న %-% ప్రజల స్వేచ్ఛ రద్దయ్యింది. అలాంటి పార్టీ నాయకులు ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడటం గొప్ప దురాశ" అని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఎంపీ ఈటెల ఖమ్మం జిల్లా పర్యటన చేశారు. ఇందులో భాగంగా ఖమ్మం వీడియోస్ కాలనీలోని మినర్వా గ్రాండ్ హొటల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు.1975లో ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ గురించి ప్రస్తావిస్తూ, "అది దేశ ప్రజల గొంతు నులిమిన రోజు. ఆ రోజు దేశ రాజ్యాంగం నిలిపివేయబడిందనీ ఆ రోజు ప్రజలపై విచక్షణా రహిత అరెస్టులు జరిగాయని,అప్పటి పాలకులు ప్రజాస్వామ్యాన్ని కాలరాసారనీ,అలాంటి పార్టీకి కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు రాజ్యాంగం మీద మాట్లాడే నైతిక హక్కే లేదు" అన్నారు."ఇవాళ పార్లమెంటులో, సభల్లో, సభ వెలుపల బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు వినిపించకపోతే వారికి గడవదు. కానీ అదే అంబేద్కర్ రాజ్యాంగాన్ని తొక్కిన పార్టీ కాంగ్రెస్ ఆ రాజ్యాంగాన్ని చూపిస్తారూ కానీ ఆచరించరని ,వారు తీసుకొచ్చిన రాజ్యాంగాన్ని తామే సస్పెండ్ చేసి ప్రజల హక్కులను కొట్టి పడేశారని ఘాటుగా విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ, వంచన, రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసులను వాడుకుంటూ ఒక్కసారి అయినా వారికి సీఎం పదవి ఇచ్చే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని ఈటెల అన్నారు. "అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని నిజంగా గౌరవించే వారు వర్గాల మధ్య సమానత్వాన్ని ఆచరణలో పెడతారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం మాట్లాడిన మాటలతోనే తృప్తి చెందుతుందనీ మోదీ మాత్రం అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేస్తున్న నాయకుడు. ఆయనే నిజమైన అంబేద్కర్ ఆశయాల వారసుడు" అని వ్యాఖ్యానించారు."ఇప్పటికీ దేశ ప్రజలకు ఒకే ప్రశ్న. గతంలో తమను మోసగించినవారికి మరోసారి అవకాశం ఇవ్వాలా? లేక దేశ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చిన నాయకుడికి మద్దతు ఇవ్వాలా? ఈ ప్రశ్నకు సమాధానం ప్రజలే ఇవ్వాలి. దేశానికి ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే బీజేపీయే సరైన మార్గం" అన్నారు ఈటెల.రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన నేతల పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించడం నేడు రాజకీయం హాస్యాస్పద స్థాయికి చేరిందని ఈటల వ్యాఖ్యానించారు., రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలను తమది అనిపించుకునే ప్రయత్నం చేస్తోందని, ఇందులో ప్రజల మేధస్సును అపహాస్యం చేయడం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు . "నిన్న దేశాన్ని ఎమర్జెన్సీ కఠిన పాలనలోకి నెట్టిన నేత పేరుతో నేడు సంక్షేమ పథకాలను ప్రకటించడం హాస్యాస్పదం. ప్రజలు మర్చిపోరేమో అన్న అహంకారంతో జరుగుతున్న ఈ రాజకీయ ప్రదర్శనలు మాకు సహించలేవు" అన్నారు. ప్రజల్ని జైళ్లలో నానా త్రహింసలు పెట్టిన నాటి పాలకురాలిని మహానీయురాలిగా ప్రాజెక్ట్ చేయాలనుకోవడం బాధాకరమని, చరిత్రకు అవమానం కలిగించడమేనని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలపై కేవలం నామపత్రం మార్చి వాటిని తమదిగా ప్రకటిస్తోందని ఈటెల ఆరోపించారు. "తాగునీటి దగ్గర నుండి ప్రజలకు అవసరమైన రహదారులు, విద్య, వైద్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని తమ ప్రభుత్వం చేసినట్లుగా ప్రజల ముందుంచుతోంది" అని వ్యాఖ్యానించారు. "వాస్తవానికి కేంద్ర పథకాలు తారతమ్యంలేకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అమలవుతున్నాయి. మోదీ ప్రభుత్వం సంక్షేమాన్ని కులం, వర్గం అనే కంటితో చూడదు. అది భారత్‌కు చెందిన ప్రతి



ఒక్కరి హక్కుగా భావించి పని చేస్తోంది" అన్నారు.కులగణన విషయంలో బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించిందని, ఈ అంశంపై నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం చాలా సమగ్రమైన చర్చలకు శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. "దేశంలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, అన్ని సామాజిక వర్గాల ఆవశ్యకతలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే విధంగా బీజేపీ ముందుకు సాగుతోంది," అని తెలిపారు. ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై నిశిత విమర్శలు చేస్తూ, ప్రజల అభివృద్ధిని హింసించేవిధంగా కాకుండా, అందరికీ సమానంగా మేలు కలిగించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని స్పష్టం చేశారు. "ఆర్భాటాలు, పేరిట ప్రకటనలు మాత్రమే కాదు, వాస్తవ వికాసమే బీజేపీ ధ్యేయం. అందుకే దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం మీద నమ్మకం పెరుగుతోంది. తెలంగాణలోనూ ఇదే ధోరణి రావాలి" అని ఆశాభావం వ్యక్తం చేశారు.జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."తెలంగాణలో రాబోయే రోజులు బీజేపీకి చెందినవే కావాలని, ప్రజలు బాధ్యతతో ఆలోచించి ఈ రాష్ట్రాన్ని కూడా దేశ ప్రధాన ఉత్థాన మార్గంలోకి తేవాలని కోరురారు.బీజేపీ ప్రజాస్వామ్య పునాది మీద నిలబడిన పార్టీ అని, రాజ్యాంగాన్ని గౌరవించే, ఆచరిస్తూ ముందుకు పోయే శక్తి. అలాంటి శక్తికి మద్దతు ఇవ్వడం ప్రజల భవిష్యత్‌కు మేలు చేస్తుంది" అని అన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో
మాజీ ఎంపీ సీతారాం నాయక్,నాయకులు తాండ వినోద్ రావు, నున్నా రవి కుమార్,దేవకీ వాసుదేవరావు, గోంగూర వెంకటేశ్వర్లు, సన్నీ ఉదయ ప్రతాప్, ఇవి రమేష్,పుల్లారావు యాదవ్, గెంటేల విద్యాసాగర్, దొంగలు సత్యనారాయణ , విజయరాజు,శ్యామ్ రాథోడ్, తడుపునూరి రవీందర్, నెల్లూరు బెనర్జీ, సుదర్శన్ మిశ్రా, పాల్గొన్నారు.

# ప్రభాకర్ మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు......

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పెరిక ప్రభాకర్ మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతారావు, సిపిఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు అన్నారు. గురువారం రోజు నేరడ గ్రామంలో సిపిఐ గ్రామ కార్యదర్శి షేక్ దస్తగిరి అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరిక ప్రభాకర్ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామంలో నిర్మించిన అమరజీ కామ్రేడ్ పెరిక ప్రభాకర్ స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిక ప్రభాకర్ కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసారని తెలిపారు. ప్రభాకర్ కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అన్నివేళలా అండదండలుగా ఉండి ఆదుకుంటుందని తెలిపారు. నేరడ అభివృద్ధిలో ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు.దూసరి కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు.పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండలకార్యవర్గ సభ్యులుగా. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా, జనేసేవాదళ్ సభ్యుడిగా పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.
ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, దూసరి శ్రీరాములు నాయకులు కొల్లి సీతయ్య, అబ్బూరి మహేష్, కొల్లి రవి, వేముల జానకిరామయ్య, అవులూరి రామిరెడ్డి, నీరుడు గోవిందరావు, ఆవుల పుల్లారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, మంకెన నాగేశ్వరరావు, చెవుల తిరుపతి రావు సీపీఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, గ్రామ శాఖ సభ్యులు మట్టా రవి, గోగుల ఆది, బాబి, శంకర్ రావు, గునుగుంట్ల వెంకన్న, గోగుల వెంకన్న, వెంకటేష్, రాగం లింగబాబు, బత్తుల రాధాకృష్ణ, గోగుల వెంకట్రావు, నాగరాజు సుమన్ టివి భక్తీ లైఫ్ స్టైల్ సిఈవో దూసరి నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలా.. పని మనుషులా



## -కూలీలుగా మారిన బడి పిల్లలు
## -కుర్నవల్లి ఉన్నత పాఠశాలలో పంతుళ్ల నిర్వాకం
## -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం
## -సోషల్ మీడియాలో చక్కెరలు కొడుతున్న వీడియో

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

ప్రైవేట్ పాఠశాలల ప్రభావంతో ప్రభుత్వ బడులకు విద్యార్థులు అంతంతమాత్రంగా వస్తున్న రోజులివి.చిన్న చిన్న మారుమూల పల్లెల్లోనూ కాన్వెంట్ల హవా నడుస్తోంది.ప్రభుత్వం విద్య కోసం ఏటా రూ.వేల కోట్లు వెచ్చిస్తుంది.ప్రభుత్వ పాఠశాలలకు పిల్లల్ని రప్పించేందుకు కొన్నేళ్లుగా అటు ప్రభుత్వం,ఇటు ఉపాధ్యాయులు ఒకవైపు కృషి చేస్తుంటే మరోవైపు మాత్రం అందుకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పిల్లలను కూలీలుగా మార్చి వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. వివరాలలోకి వెళ్తే తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించడానికి వచ్చిన విద్యార్థులతో పారిశుద్ధ్య కార్మికులు చేయాల్సిన పనులను చేపిస్తున్నారనే ఆరోపణలతో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆ పాఠశాల ఆవరణలో కాకుండా పాఠశాల బయట ప్రధాన రహదారి వెంట పిల్లలు పనిచేస్తున్న తీరు చూస్తుంటే వారు బడి పిల్లలా లేక పని పిల్లలా అన్న ప్రశ్న చూపారులకు కలిగింది.ఎంతో మంచి పేరు ఉన్న కుర్నవల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను పనిపిల్లలుగా మార్చి పనిచేపించడం ఎంతవరకు కరెక్ట్ అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనను స్థానికులు మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన,పర్యవేక్షించాల్సిన అధికారి సైతం మౌనంగా ఉండటం దేనికి సంకేతం అని అర్థం కాని ప్రశ్నగా మారింది అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**ఘటనపై విచారిస్తా:- దామోదర్ ప్రసాద్**

కుర్నవల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత పాఠశాల ఆవరణానికి బయట విద్యార్థులచే పనులు చేపిస్తున్న వీడియో తనకు చేరిందని,ఈ ఘటనపై పూర్తి సమాచారాన్ని అందించవలసిందిగా పాఠశాల హెడ్మాస్టర్ ను ఆదేశించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్ అన్నారు.